సంపుటి : 2 డిసెంబర్-2010 సంచిక : 4 Price-Rs. 20/-

# అద్భుతఘడియ


ADHBHUTHAGHADIYA

యూదులరాజుగా పుట్టినవాడెక్కడ నున్నాడు—మత్తయి 2; 2



## 2011 నూతన సంవత్సర క్యాలెండర్

మన **House hope** అనాథబిడ్డల సహాయార్థం సిద్ధంచేసిన 2011 నూతన సంవత్సర క్యాలెండర్లు వెలువడ్డాయ్-వివరాలు లోపలి పేజీల్లో చూడండి



## డా. జేకిదంపతులకు పుత్రోదయం





మాస్టర్. జస్టిన్ నిఖిల్‌వర్ధన్ మూర్తోడి



సందర్భంగా హైదరాబాద్‌లో

# SEASONAL GREETINGS FROM VARDHANS FAMILY

## అందరికి వర్ధన్స్ కుటుంబాల నుండి క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలు



May God Bless u' and all of urs on the CHRISTMAS DAY & ALL through the NEW YEAR 2011

[illegible]
[illegible]
స్థానిక సంగీత బృందము-సన్మానాలు









## పరిశుద్ధాత్మ ప్రభంజనం








## కిక్కిరిసిన ప్రజలు





## మేఘాలయ రాష్ట్రంలోని షిల్లాంగ్ మహాసభలు దైవజనులు
## శాంతవర్ధన్‌గారి సందేశాలు, ప్రార్థనల ద్వారా-గొప్ప పరిశుద్ధాత్మ ఉజ్జీవం



## పరిశుద్ధాత్మ యందలి ఆనందగానం - నాట్యం

















అత్యవసర ప్రార్థనా సహాయానికి ఫోన్లు : 0863-2354536, Cell : 9848113886

## అద్భుతఘడియ T.V. కార్యక్రమాలు



| ప్రతి సోమవారం<br>శుభవార్త T.V. ఛానెల్లో | ప్రతి మంగళవారం<br>ఉదయం గం. 6-30 ని.ల కు<br>ఆరాధన T.V. ఛానెల్లో | | T.V. |
|---|---|---|---|

Regd. No. : GTR/58/2009-2011
RNI. No. : APTEL/2008/26593

To

If undelivered please return to :
ADBHUTHA GHADIYA
P.O. Box - 306,
Kannavarithota 4th Line,
GUNTUR - 522 004. A.P. INDIA

Printed at : Prasanthi Graphics, Kannavari Thota, 6th Line, GUNTUR - 522 004.

# అద్భుతఘడియ

Volume-9, May 2010


Chief adviser




అడ్రస్ :

**అద్భుతఘడియ**

**మాస పత్రిక**

**పోస్ట్‌బాక్స్ -306**


**హేనా మేన్షన్స్**

**222, కన్నావారితోట 4వ లైను,**

**గుంటూరు - 522004.**

A.P. ఇండియా


**సంవత్సర చందా రూ. 200/-లు.**
**విడిప్రతి రూ. 20/-లు**



## సంపాదకీయ శుభసందేశం

ప్రభువైన యేసుక్రీస్తు వారి ఘనమైన నామములో
మన పాఠకులందరికీ శుభాకాంక్షలు.

ఈ మధ్య టి.వి.లో వార్తలు చూడాలన్నా, వార్తా పత్రికల్లో వార్తలు చదవాలన్న ఎంతో భయమవుతుంది. అవినీతి కంపుతో జుగుప్స కలిగిస్తున్న దేశ రాజకీయాలు, అధికారం కోసం కుమ్ములాటలు, ఎత్తులకు పైఎత్తులు సహజ మానవసంబంధాల నైతికవిలువలు నశించి తల్లిని చెరిపిన కుమారుని ఉదంతం, ప్రియునికోసం బిడ్డలను బలి చేసే భార్యల వృత్తాంతాలను, 7మందిని పగబట్టి చంపిన సైనికుని ఉదంతం---యిలాంటి అక్రమాలు, దుర్మార్గాలను గూర్చి వింటున్నప్పుడు వొళ్ళు జలదరిస్తోంది. మానవసమాజం ఎటువేపు వెళ్తోందా నైతికంగా అనే ప్రశ్న తలెత్తుతోంది.

బైబిల్ చెప్పినట్లు దినములుచెడ్డవి. అంత్యదినాలు, అపాయకరమైన దినాలు సహజసిద్ధమైన ప్రేమలు నశించి కామవికారయుక్త సమాజం, అల్లరితో కూడిన ఆటపాటలతో, అధికారదాహంతో, లక్షల కోట్ల అక్రమసంపాదనతో అవినీతితో దద్దరిలుతున్న ప్రస్తుత లోకంనుండీ విమోచించబడాలని ప్రతి విశ్వాసి కోరుకుంటాడు.

మనమైతే క్రీస్తు రెండవరాకడ కొరకు సిద్ధపడడానికి బదులుగా యింకా ఆయన మొదటి రాకడ అయిన క్రిస్మస్ పండుగ సంబరాలనే జరుపుకుంటూ మురిసిపోతున్నాం . దేవుడు లోకాన్ని ఎంతోప్రేమించి రక్షించడానికి పరలోకం నుండీ దిగి వచ్చినట్లే మనం కూడా సంఘం అనే నాలుగ్గోడల మధ్యనుండి బయలువెళ్లి ఈ దుష్ట ప్రపంచంలో, నానాటికి నైతికంగా పతనమైపోతున్న భ్రష్టుపట్టిన ఈ సమాజంలో ఏకైక లోకరక్షకుడైన యేసుప్రభుని గూర్చి ప్రకటించి ప్రజలను రక్షణలోనికి నడిపించాలి. ఈ సంవత్సరాంతం మనం ఈ సంవత్సంరమంతా ప్రభువు మనజీవితాల్లో, సంఘాల్లో, సంస్థల్లో చేసిన అద్భుతాలను గూర్చి ఆయన చేసిన మేళ్లను గూర్చి తలపోసి ఆయనను మనం మనసారా స్తుతించి కొనియాడి ఆత్మ సత్యములతో ఆరాధిస్తూ నూతన సంవత్సరంలోనికి నూతన అభిషేకాన్ని పొందుకొని అడుగిడుదాం.

పండుగ సంధర్భంలోపేదలను, విధవరాండ్రను, దిక్కులేని పిల్లలను గుర్తుచేసుకొని వారిని ఆదరించడమే నిజమైన భక్తి(యాకోబు 1:27). మన ప్రభువు మన పత్రికాపాఠకుల కుటుంబాలన్నిటినీ సుఖసంతోషాలతో నింపాలని కోరుతూక్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలతో

**ఇట్లు మీ ఎడిటర్ షాలి**

## ముఖ్య గమనిక:

పరిచర్యకోసం మీ కానుకలను, క్రాస్‌చేసిన మీ చెక్కులను, డ్రాఫ్టులనుGood News Messengers పేరున తీసి రిజిస్టర్డ్ పోస్ట్‌లో క్రింది అడ్రసుకు పంపండి. ఆన్‌లైన్ ద్వారా డబ్బు పంపేవారు వొక పోస్ట్ కార్డ్‌పై ఆ వివరాలను మాకు తెలియచేయాలి.

ఈ పత్రిక సంవత్సరమంతా మీ గృహాన్ని దర్శించాలంటే నేడే మీ సంవత్సర చందా రూ. 200/-లు పంపించమనవి.

బిషప్ డా॥ M.S. .శాంతవర్ధన్ డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్,
కన్నావారితోట 4వ లైన్, గుంటూరు-522004

ఆన్‌లైన్‌అకౌంట్ నెం. 1 01 4 5 2 6 2 3 1 1

గుంటూరు నగరంపాలెం బ్రాంచి నంబర్ 4104 అకౌంట్ హోల్డర్ M.S.శాంతవర్ధన్

గమనిక : Online ద్వారా డబ్బు పంపేవారు ఖచ్చితంగా ఎప్పుడు, ఎంత డబ్బు ఎందుకు మాకు పంపారో వొక Post Card ద్వారా మాకు తప్పనిసరిగా తెలియజేయాలి.

## Wedding Bells Congratulations

1.Immanuel weds Aruna at Kurnool ,2. Kalyan sam weds Santhi at Hyderabad, 3. Sharon weds Joshi at Vijayawada , 4.Sheeba weds Titus at Hyderabad, 5. Winston weds Reena at Guntur, 6.Vamsi weds Viditha at Guntur7. Dinesh weds Beulah at Kurnool, 8. Chaitanya weds Swetha at Gudiwada, 9. Zenet weds Kumar at Karim Nagar

## ప్రభువునందు మృతులు ధన్యులు

1.శ్రీ.సుజ్ఞానరావ్ (కరీంనగర్), 2.శ్రీ. రమేష్ జోషి (హైదరాబాద్), 3. శ్రీ. డేవిడ్ (బెంగ్లూర్), 4.శ్రీ.రూజ్‌వెల్ట్ రాజభూషణం,గుంటూర్

గమనిక: పాఠకులు ఈ కుటుంబసభ్యుల ఆదరణ నిమిత్తం ప్రార్థించండి. ఈ కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాం

–ఎడిటర్.

## 2010 నవంబర్ – బైబిల్ క్విజ్ సమాధానాలు

(1)సామె 22:7 (2) మత్త 6:24 (3) 1కొరింధి 14:1 (4) యాకో 1:12 (5) యోహా 15:14 (6) యోహా 15:4 (7) కీర్తన 23:2 (8) మత్త 4:21 (9) ఓబ 1:1 (10) మత్త 10:2

**విజేతలు: శ్రీమతి.ఆనీమేరి**

## 2010–డిసెంబర్ బైబిల్ క్విజ్ ప్రశ్నలు

(1) తూర్పు దేశపు జ్ఞానులెంత మంది?, (2) బహుగా ఆనందించిన వారెవరు?, (3) ఎవరు ఎక్కడ ఎవరిని పూజించారు? (4) నీతిమంతుడెవరు?, (5) రాజును కనిన సామాన్యుడెవరు?, (6) ఎవరు ఎవరిని అపహసించారు?, (7) ఎందుకలా జరిగింది?, (8) ఎవరు ఎందుకు బహుగా ఆశ్చర్యపడ్డారు?, (9) ఎప్పుడు క్షమించాలి?,(10) ఎలా క్షమించాలి?

మీ సమాధాన పత్రాలు నవంబర్ 20 వ తేదీలోగా మాకు చేరేటట్లు 5 రూ॥ల రెండు పోస్టల్‌స్టాంపులు కూడా మాకు జతచేసి పంపాలి. మా అడ్రస్ : అద్భుతఘడియ, బైబిల్ క్విజ్, P.O. Box : 306, గుంటూరు–522 004. ఇండియా.

### అద్భుతఘడియ యువతాపధకంలోని YOUNG PARTNERS కు ముఖ్య గమనిక

గతంలో మన అద్భుతఘడియ Young Partners లో చేరిన (ఈ సంవత్సరం చేరినవారుకాదు) వారు మీ ప్రస్తుత ఫోటోలను, మీ ప్రస్తుత వివరాలను మాకు పంపి మీ latest వివరాలను మా Computer లో పొందుపరచటానికి సహకరించమనవి. మీరు ప్రస్తుతం ఏం చేస్తున్నారో, ఎక్కడున్నారో ఎలా వున్నారో మీ కోసం బలంగా ప్రార్థించే నిమిత్తం మేము తక్షణం మీ ప్రస్తుత వివరాలన్నిటిని తెలుసుకోగోరుతున్నాం.

### మీ బిడ్డలను మన అద్భుతఘడియ YOUNG PARTNERS పధకంలో నేడే చేర్చండి

మీ బిడ్డల బంగారు భవిత నిమిత్తం నేడే మీ పిల్లలను మన అద్భుతఘడియ Young Partners Plan లో చేర్పించండి. Good News పరిచర్య నిమిత్తం వొక్కొక్కరికి రూ. 2000/–లు కానుకతో పాటు ఆ బిడ్డ నేటి 2 Passport Size ఫోటోలు, పుట్టినతేది, చదువు, వారి జీవితానికి అవసరమైన అక్కరలను వివరంగా మాకు వ్రాసి పంపండి.

**గమనిక :** ఈ కానుక మొత్తానికి 4 కంతులలో కూడా వొక్కొక్కటి రూ. 500/–లు చొప్పున పంపవచ్చును.

### మీ కానుకలు పంపాల్సిన విధానం

Good News Messengers వారి 12 రకాల పరిచర్యల నిమిత్తం మీ చెక్కులు, డ్రాఫ్టులు Good News Messengers పేరు మీద క్రింది అడ్రసుకు పంపండి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్ డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్,**

**ఎల్షద్దాయ్‌చర్చి, 222 కన్నావారితోట 4వ లైన్, గుంటూరు – 522 004. ఆంధ్రప్రదేశ్. ఇండియా.**

గమనిక : మీ **M.O.** లు కూడా పై అడ్రసుకు పంపవచ్చును.



# యేసు ప్రభువెందుకొచ్చాడీ లోకానికి?

## (క్రిస్మస్ సందేశం)

దేవాదిదేవుడైన సృష్టికర్త యేసు ప్రభుని పేర ఎందుకొచ్చాడీ లోకానికి నరునిగా? ప్రభుని మాటలలోనేచెప్పాలంటే

**“నశించిన దానిని వెదకి రక్షించడానికి ప్రభువీలోకానికి వచ్చాడు. (లూకా 19:10).**

పొట్టి జక్కయ్య గృహాన్ని ప్రభువుసందర్శించినప్పుడు ఆయన ఈమాటలను పలికాడు. ఒకవేళ పొట్టిజక్కయ్య తాను నశించిన స్థితిలో వున్నానని తలపోసి వుండక పోవచ్చును. తానువొక గొప్ప హోదాలో వున్నానని కూడా తలపోసి వుండవచ్చును. ఈనాడు మన జిల్లా కలెక్టర్లను ఆపేరుతో ఎందుకు పిలుస్తామంటే వారు ప్రధానంగా చేసే పని ప్రభుత్వానికి అవసరమైన ధనాన్ని (REVENUE ) ప్రజల నుండి తమ క్రింద వున్న అధికారుల ద్వారా వసూలు చేసి ప్రభుత్వ నిర్వహణ జరిగిస్తారు. కాబట్టి వారికా పేరు వచ్చింది. కాబట్టి పొట్టి జక్కయ్య వృత్తి రీత్యా అతని హోదా చూస్తే గొప్పదే. ప్రతివొక్కరు పన్నులు వసూలు చేసేవారంటే భయపడ్తారు. అతడు లంచగొండి, అన్యాయస్థుడు, అవినీతిపరుడని కూడా అతనిమాటలను బట్టి మనం గ్రహిస్తున్నాం. ఎందుకంటే ***‘నేను ఎవరి దగ్గరైనా అన్యాయంగా తీసుకున్నట్లయితే’*** అంటున్నాడు. అంతేకాదు అతడు పాపియైన మనుష్యునిగా సమాజమంతటి వలన ముద్రించబడిన స్థితిలో వున్నాడు. లూకా సువార్త 19వ అధ్యాయం మొదటి 10 వచనాల్లో ఈ ఉదంతం నిక్షిప్తం చేయబడివుంది. యేసు ప్రభువు జక్కయ్య ఇంట్లో వుండటానికి వెళ్లినప్పుడు అందరు ‘ఈయన పాపియైన మనుష్యుని ఇంట బస చేయడానికి వెల్లాడని’ సణిగినట్లూ వాక్యంలోవ్రాయబడింది. అందరూ అంటే ఆఅందరిలో ఆయన శిష్యులుకూడా వుండి వుండవచ్చును. సమాజంలో పెద్దగా మంచిపేరు ప్రతిష్టలులేని అవినీతిపరుని ఇంటికి దేవుని పరిశుద్ధుడు యేసయ్య వెళ్లటమేంటి? అని కొందరు శిష్యులు భావించి వుండవచ్చును. కానీ ప్రభువు ప్రజల సణుగులు,గొణుగులు ఎంతమాత్రం లక్ష్యపెట్టలేదు. ఎంతటి పాపి, అవినీతిపరుడు, అపవిత్రుని హృదయంలోనైనా ఏదో వొకమూలన పాపం నుండి బయటపడాలనే తపన,నిజ దేవునికొరకైన తృష్ణ దాగివుంటుంది. అది ప్రభువు మాత్రమే గుర్తించగలడు. యేసు ఎవరో అని జక్కయ్య ఆయనను చూడగోరాడు. ఎందుకంటే యేసు ప్రభువు already వొక celebrity గా ప్రముఖ వ్యక్తిగా (సామాన్య) ప్రజల మధ్య ప్రసిద్ధికెక్కాడు. ఆయన చేస్తున్న అద్భుతాలను గూర్చి, సూచకక్రియలను గూర్చి ప్రజలందరూ చెప్పుకోవడం ప్రారంభించారు. ఆహార,నిద్రవిషయాలు మరచి ఆయన బోధలు ప్రజలు దినాల తరబడి మైమరచి వినడం ప్రారంభించారు.

ఇటువంటి ప్రముఖమైన వ్యక్తి శపితమైన యెరికో పట్టణంలోనికి అడుగుపెట్టబోతున్నాడు. ఒకప్పుడు యెహోషువ వలన ఆపట్టణం శపించబడింది. అటువంటి వొకనాటి శపిత పట్టణంలోనికి సకలాశీర్వాదాలకు కారకుడైన దీవెనకర్త అడుగుపెట్టబోతున్నాడు. ఆ పట్టణంగుండా ఎక్కడికో వెళ్తున్నాడాయన. ఈ కాలంలో వొక ప్రఖ్యాత సినీనటుడో, రాజకీయ నాయకుడో తమ పట్టణంగుండా ఊరేగింపుగా వెళ్తాడనితెలిస్తే ఆయా పట్టణ ప్రజలు కళ్లలో వత్తులు వేసుకొని అటువంటివారిని చూసి నీరాజనాలర్పించడానికి కనిపెట్టుకొనివుంటారు ఇక్కడ పరలోకసంబంధమైన, ఐహిక సంబంధమైన దీవెనలు మెండుగా నమ్మినవారి జీవితంలో కురిపించగల దీవెనకర్త యెరికోపట్టణంగుండా వెల్తుండగా స్వాగత సన్నాహాలు, సత్కారాలు లేకపోయినా జనులు గుంపుకూడి ఆయనను చూస్తున్నారు. ఆయనను వివిధకారణాలనుబట్టి వెంబడిస్తున్నారు. ఈ సంగతి వినగానే జక్కయ్య హృదయంలో యేసునుచూడాలనే ఆశ మొలకెత్తింది. చూద్దామంటే మనుష్యులు ప్రభునిచుట్టూ గుంపుకూడి వున్నారు. పైగా తానేమో చాలా పొట్టివాడు. అందుకే అతడు మేడి చెట్టెక్కాడు.

ఒక పాపియైన మనుష్యుడు ప్రభుని ముఖాముఖి చూడలేకపోవడానికి కారణం ఇతని ఆత్మీయ కురచదనం కావచ్చు లేక ప్రభుని చుట్టుముట్టే గుంపులు కావచ్చు. ఆగుంపు నిజంగా ప్రభుని ప్రేమించే గుంపు అనుకుంటే మనం పొరబడినట్లే. అందులోఆయనను విమర్శిస్తూ ఆయనలో తప్పు పట్టుకొని శోధించి నాశనం చేయాలనుకునే పరిసయ్యులు, సద్దూకయ్యులు,మతనాయకుల ముఠా (లూకా19:47) కూడా వుండి వుండవచ్చును. ఇటువంటివారు పాపులు ప్రభుని చేరుకోవడానికి మెట్లవలె (stepping stones) వుండరు కానీ అడ్డుబండల వలె (stumbling blocks) వలె వుంటారు. జక్కయ్య ఎలాగైనా ప్రభుని చూడాలనే పట్టుదలతో మేడిచెట్టెక్కాడు. మేడిచెట్టును గూర్చి తెలుగులో చక్కనిపద్యం వొకటి వుంది. ‘మేడిపండు చూడ మేలిమైవుండు. పొట్ట విప్పిచూడ పురుగులుండున్’అని. అవును కొందరి వేషధారణ జీవితాలు అలాగేవుంటాయ్. పైకి Tip Top గా వుంటారు. well polished and tailor made gentle men & women గా పైకి కనిపిస్తారు. కానీ వారి అంతరంగజీవితం చూస్తే భయంకరమైన జిగటతో,అపవిత్రతతో,అక్రమంతో,అవినీతితో నిండి వుంటుంది. అయితే ప్రభువు ప్రతివొక్కరిని ప్రేమిస్తున్నాడు. ఆయన రక్తం మనలను బయట,లోపల కూడా కడిగి శుద్ధిచేయగలదు. యేసుప్రభుని (అనుదిన కార్యక్రమం) పరలోక తండ్రే సిద్ధం చేస్తాడు. ఆరోజు ఆయన

అవినీతిపరుడు, పాపియైనజక్కయ్య ఇంట్లో గడపాలనేది పరలోకతండ్రి చిత్తం. అందుకే ప్రభువు జక్కయ్యతో **'నేడు నేను నీ ఇంట వుండవలసి యున్నది'.** అని ప్రకటించాడు. హల్లెలూయా!ఆమాటకు జక్కయ్య వొళ్ళు జలదరించి వుండవచ్చును. 'అసలు ప్రభునికి నాపేరెలా తెలిసింది?' 'ప్రజలు నా పాప జీవితాన్ని గూర్చి కూడా ఆయనకు చెప్పారేమో! వేలాదిమంది ప్రజలు ఆయనను వెంబడిస్తుండగా నేనేదో ఆయనెలా వుంటాడో వూరికెనే చూసి పోదామనుకుంటే ఆయన నా ఇంటికే వస్తానంటున్నాడే! ఇదెంత వింత!' అని అనుకొని వుండవచ్చును. కానీ ప్రభుని ప్రతిపాదనతో అతని హృదయం పులకించిపోయింది. ఆ మాటవిని త్వరగా చెట్టుదిగి బెట్టు చేయకుండా ప్రభుని తన గృహంలో చేర్చుకున్నాడు. మనం కూడా ప్రభుని ప్రేమపూర్వక పిలుపును విన్నప్పుడు భేషజాలకు పోక కులాధిక్యత,అధికారదర్పం,ధన అహంకారమనే చెట్టును దిగి ప్రభుని మన హృదయగృహంలో చేర్చుకోవాలి సంతోషంగా. ఈ వర్తమానం ద్వారా ప్రభువు నీ హృదయతలుపులు తడ్తున్నాడు. (ప్రకటన 3:20). ఇప్పుడే మోకరించి వున్నపాటుగా ప్రభుని నీ హృదయంలో చేర్చుకుంటావా? నీ పాప జీవితమెటువంటిదైనా సరే! దాన్ని గూర్చి ఆలోచిస్తా కూర్చోకు. ముందు ప్రభుని నీ హృదయంలో చేర్చుకో అప్పుడు నీబ్రతుకే మారిపోతుంది. వొక చీకటిగదిలో చీకటిపోవాలంటే బెత్తం తీసుకొని 'చీకటిపో,పో!' అని నీవెంత అరచి విన్యాసాలు చేసినా చీకటి ఎంతమాత్రం పోదు. వొక చిన్న క్రొవ్వొత్తిని వెలిగించి ఆ చీకటి గదిలోనికి తీసుకొని వెళ్తే చీకటి దానంతటికది పారిపోతుంది. అలాగే నీ పాపజీవితం నుండీ బయటపడాలని నీవెన్నిప్రయత్నాలుచేసినా నీవు బయటపడలేవు. ఇంకా జిగటగల వూబిలో కూరుకొనిపోయి నశిస్తావు. ముందు ఉన్నపాటుగా నిన్ను నీవు నీ సమస్యలతో సహా ప్రభునికి సమర్పించుకో. నీ హృదయ గృహంలోనికి ఆయనను ఆహ్వానించు. ఆయన నీ జీవితంలో ప్రవేశిస్తే నీ జీవితము మారిపోతుంది. జక్కయ్య, ప్రభుని సంతోషంగా తన గృహంలోనికి చేర్చుకున్నాడు. అంతకుమించిన ఆనందంతో ప్రభువు జక్కయ్య ఆతిథ్యాన్ని స్వీకరించాడు. అంతే !జక్కయ్య జీవితగమనమే మారిపోయింది.

'తన ఆస్తిలో సగం పేదలకిచ్చేస్తానని, ఎవరి దగ్గరైనా తాను అన్యాయంగా డబ్బు తీసుకొనివుంటే అతనికి నాలిగింతలు చెల్లిస్తానని' జక్కయ్య స్వచ్ఛందంగా ప్రభుని వద్ద ప్రకటిస్తున్నాడు. అలా చేస్తే అతనికేం మిగులుతుందిక? అంటే జక్కయ్య 'ఆకాశమందున నీవుతప్ప నాకెవరున్నారు? నీవు నాకుండగా లోకములోనిది ఏదియు నాకక్కరలేదు. (కీర్తన73:25) అని కీర్తన కారుని వలె చెప్పగలడు. హల్లెలూయా.

యేసు ప్రభుని సాహచర్యం వలన జక్కయ్యలో ఎంత మార్పు సంభవించిందో చూడండి. దోచుకొని,దాచుకునేవాడు తన సమస్తాన్ని పంచి పెట్టేవానిలా మారిపోయాడు. ప్రభుని ఆదేశాన్నిబట్టి కాదు తనంతకు తానే ఈ నిర్ణయాన్ని తీసుకున్నాడు. దేవునికి స్తోత్రం.

ఈ మాటకు ప్రభువెంతగానో ఆనందించి అతనిని ఇతడు నిజంగా అబ్రహాముకుమారుడే.(అబ్రహాము విశ్వాసులకు తండ్రి మరియు దేవునికి స్నేహితుడు. )నేడు ఈ ఇంటికి రక్షణ వచ్చిందని ప్రకటించాడు. దేవునికి స్తోత్రం.

ప్రభువు నశించిన స్థితిలోవున్న వారిని దర్శించి రక్షించాడు. ఆయన 5 మంది భర్తలతో జీవించి మరొకనితో అక్రమజీవితం జీవిస్తుండిన సమరయ స్త్రీని సంధించి ఆమె బ్రతుకునే మార్చివేశాడు. ఆమెలోని పాపపుతృష్ణను తొలగించి దాని స్థానంలో తనకుండే 'నశించుచున్న ఆత్మలను గూర్చిన తపనను వుంచాడు. అందుకే ఆమె పాతబ్రతుకనే కుండను ప్రభుని పాదాల దగ్గరనే వదలిపెట్టి వెళ్లి తన గ్రామంలో ప్రభునిగూర్చి సాక్ష్యమిచ్చి దాదాపు గ్రామమంతటిని ప్రభుని పాదాల వద్దకు నడిపింది. (యోహాను4:2-42) వారాయనను లోకరక్షకునిగా గుర్తించి విశ్వసించారు. ఆ వూరిలోకెల్లా పాపాత్మురాలని పేర్కొనబడిన స్త్రీ ప్రభునిపాదాలను కన్నీటితోకడిగి ప్రశస్థమైన అత్తరు ఆయన పాదాలకు పూసి (కీర్తన 2:12) ఆయన పాదాలు ముద్దుపెట్టుకొని పునీతురాలైంది. కాబట్టి ఆమె విస్తారమైన పాపాలు క్షమించివేయబడ్డాయ్. పాపికాశ్రయం ప్రభుని చరణాలే అని నమ్మి ఆయన పాదాలనాశ్రయించి ఆమె తన విశ్వాసాన్ని బట్టి రక్షించబడింది. దైవ సమాధానాన్ని పొంది వెళ్లింది. (లూకా 7:36-50). పాపాలు క్షమించడానికి, పాపికి శిక్ష విధించడానికి ప్రభునికిమాత్రమే అధికారముంది (రోమా8:34), (మార్కు2:10). ఎందుకంటే ఆయన మాత్రమే మన పాపాల నిమిత్తం సిలువలోమూల్యాన్ని చెల్లించిన దేవుడు. మన పాపప్రాయశ్చిత్తబలిగా సిలువలో మనకోసం ప్రాణంపెట్టిన దేవుడు. తన దైవత్వాన్ని ఋజువు చేస్తూ పునరుత్థారుడై మరణాన్ని గెలిచి సజీవునిగా లేచిన దేవుడు. అందుకే వ్యభిచారమందు పట్టబడిన స్త్రీకి శిక్ష విధించడానికి ఆయనకు సంపూర్ణమైన అధికారమున్నా ఆయన ఆమెను శిక్షించకుండా క్షమించి ప్రాణభిక్ష పెట్టి వదిలేశాడు. (యోహాను8:1-10). ఇక పాపము చేయకుమని ప్రేమతో ఆమెను హెచ్చరించి పంపాడు.

ప్రియ పాఠకా! ఈరోజు నీ పాపాన్నిబట్టి, అపవిత్రతనుబట్టి, అవినీతినిబట్టి నశించిన స్థితిలో వున్నావా? అయితే ఈ క్షణమే ప్రభుని వద్దకు రా! ప్రభువు నీ పాపమంతా తన రక్తంతో కడిగి శుద్ధిచేసి నిన్ను క్షమించి తన బిడ్డగా చేసుకుంటాడు. త్వరపడు. చాలాకాలం క్రితం నేనొక సంఘ కాపరిగా వున్నప్పుడు ఆ సంఘానికి ఆ గ్రామానికి చెందిన వొక స్త్రీ బొంబాయ్ నగరం నుండి వచ్చింది. 16 సంవత్సరాల ప్రాయంలో బొంబాయ్‌లోని వేశ్యా గృహానికి అమ్మివేయబడిన ఆమె అయిదారు సంవత్సరాలకొకసారి స్వస్థలానికి వచ్చి వొకటి రెండు నెలలు గడిపి తిరిగి బొంబాయ్ నగరానికి వెళ్లిపోతూవుంటుందని చెప్పారు స్థానికులు,సంఘపెద్దలు. అందరూ ఆమెను తిరస్కారభావంతో చూస్తున్నట్లనిపించి ఆమెతో మాట్లాడటానికే బిడియపడే వాన్ని నేను. అయితే ఆమె అక్కడున్నంతకాలం దేవునిమందిరానికి వచ్చి కన్నీళ్లతో దేవుని స్తుతించి ప్రార్థించేది. ఆమె కన్నీళ్లను దేవదూతలొక బుడ్డీలో పడ్తున్నారా అన్నట్లు (కీర్తన56:8) వొక దృశ్యం నా మనోఫలకం మీద తటాలున మెరిసి అదృశ్యమైపోయేది. అందుకే మరొకసారి స్వగ్రామానికి వచ్చినప్పుడు  ఆమె అభ్యర్ధనను మన్నించి ఆమె గృహాన్ని దర్శించడం ప్రారంభించాను. ఆమె ఆతిథ్యాన్ని స్వీకరించడం ప్రారంభించాను. ఆమె కానుక యిస్తే తీసుకోవడం ప్రారంభించాను. కొన్ని కనుబొమలు పైకి లేశాయ్. కొన్ని కండ్లు నన్ను నిలదీస్తున్నట్లు, ప్రశ్నిస్తున్నట్లు కనిపించాయ్. నేను లెక్క

చేయలేదు. ప్రభుని ప్రేమతో పరామర్శించడం ప్రారంభించాను. ఆమె తిరిగి బొంబాయ్‌నగరం యిక ఎన్నటికి కూడా వెళ్లకుండా ఆగిపోయింది. ఆమెకు వివాహం కూడా జరిగింది. పిల్లలు కూడా కలిగారు. ఏం? వేశ్యయైన రాహాబును ఆమె విశ్వాసాన్ని బట్టి దేవుడు రక్షించినప్పుడు ఇశ్రాయేలీయులు తమలో చేర్చుకోలేదా? ఆమెకు పెళ్లి కాలేదా? పిల్లలు కలగలేదా? ఆమె యేసుక్రీస్తు వంశావళిలో చేర్చబడలేదా? హల్లెలూయా. The power of God's agape love is tremendous! అవునా?

## వ్యాధిని బట్టి నశించిన స్థితిలో వున్న వారిని రక్షించడానికి

యోహాను సువార్త 5వ అధ్యాయం మొదటి 16వచనాల్లో బెతెస్థ అనే కోనేటి వద్ద 38 ఏండ్ల నుండి వ్యాధిగ్రస్తుడైన వ్యక్తి పడివున్నట్లు చూస్తున్నాం. అతడు ఏకాకిగా వున్నాడు. నిస్సహాయస్థితిలోవున్నాడు. అక్కడ పడివున్న లక్షలాది మంది రోగులకు సహాయపడటానికి వారి వారి కుటుంబసభ్యులు, సహాయకులు వున్నారు. ఇతనికైతే దూత వచ్చి ఆ నీళ్లను కదిలించినప్పుడు ఆ నీళ్లలోనికి దించడానికి సహాయకులెవరూ లేరు. అతని పాపాన్ని బట్టి బహుశా అతనికా అనారోగ్యస్థితి సంభవించివుండవచ్చును. అయితే ఏనాటికైనా తాను స్వస్థపడ్తానని విశ్వసించి అతడు ఆ స్థలాన్ని వదలిపోకుండా 38 సంవత్సరాలుగా నిరీక్షణతో అక్కడే పడివున్నాడు. ప్రభువతన్ని దర్శించి స్వస్థపరచాడు. మరెక్కువ కీడుకు గురికాకుండా యికను పాపం చేయవద్దని అతన్ని ప్రేమతో హెచ్చరించాడు. 1977లో, 2005లో, 2010లో నేను ముమ్మారు మరణపడక మీద వున్నప్పుడు దేవుడు ఎంతో ఆశ్చర్యకరంగా నన్ను ముట్టి స్వస్థపరచి లేపాడు. అంతేకాదు అనేకులను స్వస్థపరచడానికి, మరణపడకపై నుండి లేపడానికి ప్రభువు నన్ను వాడుకున్నాడు, వాడుకుంటున్నాడు. దేవునికి స్తోత్రం. అనేక సంవత్సరాల క్రితం నేను నా ఇంటివరండాలో కూర్చొని వ్రాసుకుంటూవుండగా వొక రిక్షా అతడు చేతిలో ఏదో పొడవాటి వస్తువును మోసుకుంటూ లోనికి వచ్చాడు. సూర్యుడు ఎదురుగానూ కళ్లపై వెలుగు సారిస్తుండడంతో అదేంటో వెంటనే గుర్తించ లేకపోయాను నేను. తీరా దగ్గరికివచ్చినప్పుడు చూసి నివ్వెరపోయాను. కేవలం ఎముకలగూడువలె వున్నవొక వ్యక్తిని అతడు చేతుల్లో మోసుకొని వచ్చి నా ముందు సోఫాలో పరుండ బెట్టాడు. తాను నిరుపేద వ్యక్తినని, వున్న వొక్క ఇత్తడి బిందె అమ్మి రైల్‌టికెట్ కొనుక్కొని గుంటూర్ కొచ్చానని నల్లత్రాచు, తెల్లత్రాచు కాటువలన తానా రీతిగా అస్థిపంజరంగా మారానని ఎక్కడా స్వస్థతలేక నేను వ్రాసిన 'స్వస్థపడగోరుచున్నావా?' అనే పుస్తకం చదివి యింతదూరం వచ్చానని, తన ఏకైక కుమార్తెను తాను తన కుల సంఘపు వాళ్లకు అప్ప జెప్పి 'అమ్మా! ఈ దేవుడు శాంతవర్ధనయ్యగారి ద్వారా స్వస్థపరిస్తే తాను తిరిగివస్తానని, లేకుంటే అక్కడి మున్సిపాలిటీ వారు తన మృతదేహాన్ని పారేస్తారు. 'ఏడ్వకు' అని చెప్పి వచ్చానని యిక కదలలేక, డబ్బు లేక గుంటూరు స్టేషన్‌లో కూలిపోతే ఈ రిక్షా అతడు దయతలచి తెచ్చాడు' అని నాతో శక్తినంతా కూడదీసుకొని ప్రతిమాట వొత్తి పలుకుతూ చెప్పాడు. 'యేసుప్రభువు నా ద్వారా నిన్ను స్వస్థపరుస్తాడని నమ్ముతున్నావా?' అని ప్రశ్నించాను. 'నమ్మబట్టేగదయ్యా యింతదూరం వచ్చింది?!' అన్నాడు శక్తినంతా కూడదీసుకొని. 'అలాగైతే యేసునామంలో లేచినడు' అని ఆదేశించాను. ఆశ్చర్యం! మహాద్భుతం! వెంటనే అతడులేచి స్వస్థపడి గంతులువేయడం ప్రారంభించాడు. హల్లెలూయా! తర్వాత చాలా కాలానికి నేను ట్రైన్‌లో వైజాగ్ వెళ్తూ రాజమండ్రి ప్లాట్‌ఫాంపైన దిగి కాఫీ త్రాగి రైలెక్క బోతుండగా తెల్లని బట్టల్లో మెరిసిపోతున్న వొక వృద్ధుడు పరుగు పరుగున నా వద్దకొచ్చి నా కాళ్ల ముందు మోకరించి నమస్కరించి 'అయ్యా! నన్ను గుర్తుపట్టలేదా? నేను ధవళ సత్యాన్ని' అన్నాడు. హల్లెలూయా! అలనాడు మరణపు కౌగిలిలో రిక్షా అతను లోపలికి మోసుకొని వచ్చిన వ్యక్తే అతడు. అంతలోనే రైలు కూత వేసి కదిలింది. నేను రైల్లోనికి దూకాను. అతడులేచి నమస్కరిస్తూ 'అయ్యా తమరి దయవలన నా కుమార్తె పెళ్లి కూడా అయిందండి!' అన్నాడు కదుల్తున్న రైలువెంబడి తానుకూడా ప్లాట్‌ఫారం మీద పరిగెడ్తూ.

"నా దయ ఏమి లేదు. అదంతా యేసు ప్రభుని కృప మాత్రమే!" అని గట్టిగా అరచాను. రైలు కదలిపోయింది.

ప్రియ పాఠకా! వ్యాధిపడక మీద, మరణపడక మీద నశించిన స్థితిలో వున్నావా? నిరీక్షణ కోల్పోకు, ప్రభుని ఆశ్రయించు! నీవు నమ్మితే దేవుని మహిమను చూస్తావ్ (యోహాను 11:40).

## వివిధ సమస్యలను బట్టి నశించిన స్థితిలో వున్న వారికి విడుదల

యేసుప్రభువు వివిధసమస్యలను బట్టి నలిగినస్థితిలో వున్నవారిని, (లూకా4:18) నశించినస్థితిలో వున్నవారిని విడిపించడానికై ఈ లోకానికి వచ్చాడు. వేలాది దయ్యాలబంధకాలలో వున్న వ్యక్తిని విడిపించడానికై ఆయన సముద్రపు అద్దరి నుండి యిద్దరికివచ్చి సాతానుశక్తులనుండి అతన్ని విడిపించాడు(మార్కు5:1-20). నీ కుటుంబంలో, నీ మీద నీ కుటుంబ సభ్యుల మీద సాతానుశక్తులు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాజ్యం చేస్తున్నాయా? అలాగైతే వచ్చి ప్రభుని ఆశ్రయించివేడుకో. ప్రభువు అపవాదిక్రియలను లయం చేయడానికే ఈలోకానికి వచ్చాడని వాక్యం సాక్ష్యమిస్తోంది. (1యోహాను3:8). నీకుమార్తెను మూర్ఛాత్మ పట్టి కాముకపు తృష్ణ కలిగించినందున అన్యుని ప్రేమించి ప్రభుని విడిచి అతన్నే పెండ్లాడ గోరుతోందా?(యెషయా19:14). నీ కుమారుని అపవిత్రాత్మలు పట్టి పీడిస్తున్నందున వ్యభిచారాత్మతో నడుస్తూ నిత్యం తనకే హానికలుగ జేసుకొనే జీవితం జీవిస్తున్నాడా? క్రోధాత్మపట్టిన నీ భర్త త్రాగుబోతై డబ్బు వ్యర్థంచేస్తూ గొడ్డును బాదినట్లు నిన్నుబాదుతూ నిన్ను హింసిస్తున్నాడా?(1సమూయేలు18:11). పది రకాల దురాత్మలున్నాయ్. అవి ఏరీతిగా నిన్ను, నీ కుటుంబీకులను పీడిస్తున్నా నేడే నిరీక్షణతో ప్రభుని వద్దకొచ్చి ఆయనను ఆశ్రయించు. యేసు ప్రభువు మేలు చేసేదేవుడని, అపవాది చేత పీడింపబడే వారిని స్వస్థపరచడానికే దేవుడాయనకు తోడైయుండి పరిశుద్ధాత్ముని చేత ఆయనను అభిషేకించాడని మరువకు (అపో.కార్య. 10:38).

## ఆర్థిక చిక్కుల నుండి విడుదల

భయంకరమైన ఆర్థిక చిక్కులనుబట్టి ఆత్మహత్య చేసుకోవడానికి, దొంగిలించడానికి, దోచుకోడానికో,యితరులను వంచించడానికి సాతాను నిన్ను ప్రేరేపిస్తున్నాడా? సర్వసంపదల అధిపతి, పరలోకరాజు, సర్వలోకసృష్టికర్త మహా ఐశ్వర్యవంతుడైనప్రభువు నిన్ను, నన్ను ధనవంతులుగా చేయాలనే ఆయన ఈలోకంలో దరిద్రునిగా, దారిద్ర్యంలో జన్మించినట్లు వాక్యం తేటతెల్లం చేస్తోంది(11కొరింధి8:9).మన దారిద్ర్యం నుండీ బయటపడే ఏకైక మార్గం మనం దేవుని పొలంలో (పరిచర్యలో) ధారాళంగా కానుకలు విత్తడమే, మన లేమిలోనే మనం ఫలించాలి, సేవకై యివ్వాలని దేవుడు కోరుతున్నాడు. కన్నీళ్లతో విత్తెడివారు తప్పక ఆనందగానంతో పనలు మోసుకొనివచ్చే రోజు తప్పక వస్తుంది(కీర్తన126:5-6).పేదసారెపతు విధవరాలు,ముందు ప్రవక్తకు అప్పం చేసిచ్చినందునుబట్టి భయంకరమైన కరువు కాలమంతా దేవుడామెను, ఆమె బిడ్డను పోషించాడు. వొక చిన్న బాలుడు తన ఆహారమైన 5 రొట్టెలను, 2 చేపలను ప్రభుని చేతులలో పెట్టబట్టి వేలాదిమంది ఆకలి తీరడమేగాక అతనికి 12 గంపల ఆహారం మిగిలింది.1977లో నా హాస్పిటల్ బిల్లు దాదాపు 4 వేలు కట్టలేని బహుదీన, దారిద్ర్య స్థితిలో నేనున్నప్పుడు వొక సువార్తికుడు కొంత ఆర్థిక సహాయం నిమిత్తం నన్నడుగుతూ ఉత్తరం వ్రాసాడు.నాకే డబ్బు అవసరమైన ఆ సమయంలో చేతిలో వున్న కొంత డబ్బు నా భార్య సలహాపై, ఆత్మ నడుపుదలతో నేనతనికి పంపడం వలన ఎవరో వచ్చి కొద్ది రోజుల్లోనే నా బిల్లంతా కట్టి వెళ్లిపోయారు. ఆ బిల్లు ఎవరు కట్టారో నాకీనాటికి తెలియదు. పైగా నా పరిస్థితి తెలిసిన వొక వ్యక్తి సుదూర ప్రాంతం నుండీ నాకు తర్వాత 14 వేల రుపాయలను కూడా పంపాడు. దేవునికి స్తోత్రం!హల్లెలూయా!

ప్రియ పాఠకా! నీ ఆర్థిక ఊబి నుండి బయట పడే నిమిత్తం నేడే దేవుని పరిచర్యకై నీ లేమిలోనే యివ్వడం ప్రారంభించు. పదివేల రుపాయలిచ్చి మా అద్భుత ఘడియ T.V. కార్యక్రమ మొక దానిని sponsor చెయ్! లేక మేము పోషిస్తున్న అనాధల నిమిత్తం తక్షణ సహాయం పంపించు. దేవుడు తప్పక నిన్ను దీవిస్తాడు. నీకు మేలు చేస్తాడు.నిన్ను నీ ఆర్థిక ఊబినుండి పైకి లేవనెత్తుతాడు. యెహోవా ఆశీర్వాదం ఐశ్వర్యమిస్తుంది. నరుని కష్టంచేత అది ఎక్కువకాదు(సామెతలు10:22) తన ప్రియులు నిద్రిస్తుండగా తెచ్చి యిచ్చే దేవుడాయన (కీర్తనలు127:2) ఉత్సాహంగా యిచ్చే వారిని దేవుడెంతో ప్రేమిస్తాడు(2కొరింధి9:7). కొంచెంగా విత్తువాడు కొంచెంగానే కోస్తాడు. విస్తారంగా దేవుని పరిచర్యలో విత్తేవాడు విస్తారమైన ఐహిక, పారమార్థిక ఫలాలు పొందుకుంటాడు.(2కొరింధి9:6). నిరుపేదలైన మాసిదోనియా సంఘస్థులు తమ సామర్థ్యమును మించి యిచ్చినట్లు మనంకుడా మన పేదరికంలోనే ఎంతోదాతృత్వంతో దేవునికిచ్చి ఫలిద్దాం(2కొరింధి8:1-5) మనలో ఎవరూ దేవుని జేబుదొంగలుగా వుండి శాపాన్ని కొని తెచ్చుకోగూడదు(మలాకి3:8-10).

## వివిధ కుటుంబ సమస్యలతో నశించునస్థితిలో వున్నవారికి విడుదల ,జీవం

ఒక సాయంసంధ్య సమయాన వొక యవ్వనస్తురాలైన మహిళ నాలుగైదుసంవత్సరాల ఆడపిల్లను తీసుకొని వచ్చింది. కొంత కులీన కుటుంబానికి చెందిన స్త్రీలాగే కనిపించింది. ముఖమంతా పీక్కుని పోయింది.ఆ చిన్నపిల్ల కళ్లలో దైన్యం గూడుకట్టుకొని వుంది.ఆ స్త్రీ ధారాపాతంగా కన్నీరు కారుస్తోంది.ఆమె వొక అన్యురాలు! మన 'అద్భుత ఘడియ' కార్యక్రమాలు క్రమం తప్పకుండా చూసేది. భర్త అభ్యంతర పెట్టేవాడు కాదు. కానీ సత్యాన్ని గ్రహించి ఆమె క్రీస్తును స్వరక్షకునిగా అంగీకరించి విగ్రహారాధన మానివేసింది.దాంతో భర్త హింసించడం ప్రారంభించాడు. ఆ హింసను తట్టుకోలేక బిడ్డతోసహా చెరువులోదూకి చనిపోవడానికి ఇల్లు వదలి బయట పడింది. ప్రభువామెను చావనీయలేదు. అంతరాత్మ ద్వారా ఆమెను గద్దించాడు. ఎవరి సందేశాలనుబట్టి ఆమె క్రీస్తును స్వరక్షకునిగా అంగీకరించిందో ఆయన ఇంటికే వెళ్లమని నడిపిస్తే నావద్దకు వచ్చానంది. పుట్టింటికి కూడా వెళ్లలేదు.ముందు ఫోంచేయమన్నాను. స్వగృహంలో ఆశ్రయమిచ్చాను. 40 రాత్రుల ఉపవాస ప్రార్థనలు ప్రారంభించాం.ఆమెకు బాప్తిస్మం కూడా ఇచ్చాను. ఆత్మీయంగా ఎంతో బలపడింది. కొంచెం తెప్పరిల్లి కోలుకున్న తర్వాత పుట్టింటికి ఫోన్ చేయమన్నాను. ఆమె నిమిత్తం అప్పటికే వారు కార్లు, జీపులు వేసుకొని వెదుకుతున్నారు.చెరువులు,దొరువులు వెదికారు.

చివరికి ఫోన్ అందుకొని ఆమె తలిదండ్రులు మన 'అదుల్లాం' ఆశ్రయగృహానికి వచ్చారు.కన్నకూతురుని, మనుమరాలిని సజీవంగా చూసి ఆమె తలిదండ్రులు ఆనందబాష్పాలు రాల్చారు. మా బిడ్డను పసిపాపను కడుపులో పెట్టుకొని కాపాడారయ్యా ఇన్నాళ్లు, అని ఎంతగానో నాకు ధన్యవాదాలు చెల్లించారు.

'అన్నట్లు మాఅల్లుడు మాకుమార్తెకు యేసుప్రభుని ప్రార్థించుకోవడానికి స్వేచ్ఛనిస్తాను. తనతోపాటు పూజలు చేయడానికి బలవంత పెట్టి (చితగ్గొట్టిచంపను) పీడించనని హామియిచ్చాడని' చెప్పారు వారు. ఆమె వెళ్లమంటారా?అని నన్ను అనుమతి అడిగింది.'తప్పకుండా వెళ్లు! అవిశ్వాసియైన భర్త విశ్వాసితో సంసారం చేయగోరితే సమ్మతించవచ్చని వాక్యం చెబుతోందని చెప్పాను(1కొరింధి7:13).వారు వెళ్లే ముందు తాత గారి వొడిలో నుండి ఆమె నాలుగైదు సంవత్సరాల కుమార్తె దిగి నా వద్దకు నెమ్మదిగా వచ్చి నా చెవిలోగుసగుసలాడ్తున్నట్లు 'మా నాన్న మారేలా చేయండి' అంది. 'నేను తప్పక ప్రార్థిస్తాను' అని హామి యిచ్చి ఆ బిడ్డ చెక్కిలిని ముద్దాడాను.అన్నట్లు ఆ చిన్నారి చిన్నిహృదయంలోఎంత గొప్ప భారం దాగి వుందో గదా!?

----

## దైవిక మహిమశాల **ABODE of God's glory**

దైవదర్శనాన్ని బట్టి విజయవాడ- గుంటూర్ నగరాల మధ్య నిర్మించి తలపెట్టిన ఆధ్యాత్మీక కేంద్రం (**Open air spiritual centre**) నిమిత్తం మీ విరాళాలను (చెక్కులు, డ్రాఫ్టులు), **Good news Messengers** పేరట క్రింది అడ్రసుకు పంపి దైవాశీస్సులు పొందండి,


**Dr.M.S.Santha vardhan**
**Directar GNM**
**Kannavari thota 4th line**
**Guntur-522004**


పదివేల రూపాయలు అంతకు పైనయిచ్చిన వారి పేరు కేంద్రాన్ని సందర్శించివారు ప్రార్ధించే నిమిత్తం శిలాఫలకంపైన పేర్కొనబడ్తాయ్.

## ముఖ్యగమనిక

Guntur కన్నావారి తోట 4వలైన్లో ఎల్షద్దాయ్ చర్చిలో క్రింది సమయాల్లో వచ్చి రోగులు, వివిధ అక్కరలలో వున్న వారు వచ్చి శాంతవర్ధన్ గారితో యితర ప్రార్ధనాయోధులతో ప్రార్ధనలు చేయించుకొన వచ్చును.

**సమయాలు**

ప్రతి ఆదివారం ఉదయం 11గం॥లనుండి మధ్యాహ్నం 2గం॥ల వరకు

ప్రతి నెల రెండవ శనివారం రాత్రి 10గం॥లనుండి

తెల్లవారు ఝూము 5గం॥ల వరకు

**విజయవాడ గాంధీ నగర్‌లోని** Press club లో

ప్రతి 3వ శనివారం సాయంత్రం 6గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు

## స్ధానిక. జాతీయ. అంతర్జాతీయ వార్తలు

- ★ అమెరికాలోని వీక్లీఫ్ అనే సంస్థ ఆ దేశ రహస్య డాక్యుమెంట్లను బట్టబయలుచేస్తే అమెరికాకు ముచ్చెమటలు పట్టిస్తోంది.
- ★ 2 స్పెక్ట్రమ్ అవినీతి స్కాంపై జాయింట్ పార్లమెంటరికమిటి వేయాలని ప్రతి పక్షాలు పట్టుపట్టడంతో పార్లమెంట్ కార్యక్రమాలు జరుగకుండా స్ధంభించి పోయింది.
- ★ ఉత్తర కొరియా దక్షణకొరియాపై దాడిచేసి కయ్యానికి కాలు దువ్వుతోంది.
- ★ కాంగ్రెస్ అధిష్టానం శ్రీ రోశయ్యగారిని ముఖ్యమంత్రి పదవి నుండి తొలగించి శ్రీ. కిరణ్‌కుమార్‌రెడ్డిగారిని ముఖ్యమంత్రిగా నియమించింది.
- ★ గతంలో శాంతవర్ధన్‌గారు నిర్వహించిన శుభసందేశ మహాసభలలో పాల్గొని వేదికపై వారితో ప్రార్ధనలు చేయించుకున్న శ్రీయుతులు వివేకానందరెడ్డిగారు, కన్నాలక్ష్మీనారాయణగారు, కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు, శంకర్రావ్‌గారికి ఎ.పి. మంత్రివర్గంలో ఈసారి మంత్రి పదవులు లభ్యమయ్యాయ్. ఈనలుగురు రాయలసీమ, కోస్తా, తెలంగాణ, హైదరాబాద్‌కు చెందినవారు.

**వరుడు కావెలెను**

1. B.Tech (Mechanical) చదివి Pune లో చేస్తున్న 25సం॥రాల యువతికి వరుడు కావలెను (Jy)(ఎత్తు5'2")
2. 26సం॥రాల B.D.S చేసి Raxhaul లో Work చేస్తున్న యువతికి వరుడు కావలెను.

**వదువు కావెలెను**

1. ఆస్ట్రేలియాలో Project Leader గా work చేస్తున్న 32 సం॥రాల యువకునికి దైవ-భయం కల్గిన యువతి కావలెను. (G.K.V-ONG)
2. M.C.A చదివి Software Engg గా పనిచేస్తున్న 31సం॥రాల యువకునికి వధువు కావలెను. (Sam)(ఎత్తు5')

అస్సాంలో బాంబులతో పేల్చివేయబడిన వంతెనల స్థానంలో తాత్కాలికంగా వెదురు బొంగులతో నిర్మించబడిన తాత్కాలిక వెదురుబొంగు వంతెనలపై దైవజనులు శాంతవర్ధన్‌గారిని భుజలపై మోసికొని వస్తున్న దృశ్యం



కొండలుకోనలు, లోయలు నదీనదాలు దాటుకొని బిడ్డలను మూపుపై మోసుకొని వచ్చిన మారుజాతి ఆదివాసి మహిళ



స్వస్థతా ప్రార్ధనకై తెచ్చిన తీవ్ర వ్యాధిగ్రస్థురాలైన 12సం॥ల బాలిక కళ్లు తేలేసి అచేతనురాలై ఊపిరి ఆగిపోయిందిన్నారు ఆత్మనడుపుదలతో దైవజనుడు బిడ్డను భుజనవేసికోగా ఆబిడ్డలోనికి జీవం ప్రవేశించి పోయిన శ్వాసతిరిగి వచ్చి బ్రతికింది.







18 సంవత్సరాలుగా మంచంపట్టి కదలలేని స్థితిలో వున్న రోగి మీద శాంతవర్ధన్‌గారు ప్రార్ధించియిచ్చిన కర్చిఫ్ వేసి ఆమె బహుకష్టంతో మంచం మీదనుండి లేపి మోసుకొనిరాగా ప్రభువు తక్షణ స్వస్థత నిచ్చాడామెకు







అనేక సంవత్సరాలుగా నడుము వంగిన స్థితిలో వూచచేతితో వున్న వ్యక్తికి తక్ష్యణ అద్భుత సంపూర్ణ స్వస్థత






## జెన్ని



**2010 అస్సాం–గౌహతి సభలలో Guest houseలో సైతం సందర్శకుల తాకిడి. అనేకమంది క్రైస్తవులు, క్రైస్తవేతరులకు ప్రత్యేక ప్రార్ధనలు**











## అద్భుతఘడియ T.V. కార్యక్రమాన్ని SPONSOR చేయండి

అద్భుతఘడియ వొక T.V. Episode నిమిత్తం **10** వేల రూపాయలు పంపి లక్షలాదిమంది రక్షణకు, ఉజ్జీవానికి, దీవెనలకు మీరు కారకులు కావడమే కాకుండా మీకోసం, మీ బిడ్డలు, మీబిడ్డల బిడ్డల నిమిత్తం సైతం మెండైన దైవాశీస్సులు సమకూర్చుకొన మనవి. Sponsor చేస్తున్న వారి ఫోటో కూడా పంపండి.

## అద్భుతఘడియ T.V. క్లబ్‌లో చేరండి, చేర్పించండి

అద్భుతఘడియ T.V. క్లబ్‌లో నేడే చేరి నెల, నెలా రూ. **100/-**లు లేక రూ. **200/-**లు లేక రూ. **500/-**, రూ. **1000/-**, యిలా ప్రభువు ప్రేరేపించి మీకు సామర్థ్యమిచ్చిన కొలది క్రమంగా పంపి మన T.V. కార్యక్రమాల ద్వారా లక్షలాది మంది మీరు ఆశీర్వాద పాత్రులుగా దేవుని చేతులలో వాడబడి విస్తారమైన దైవాసీస్సులు, వివిధ దీవెనలు పరలోకంలో, ఇహలోకంలో, మీకోసం మీ కుటుంబ సభ్యులందరికోసం సంపాదించుకొన మనవి.

మీరు M.O. లు పంపాల్సిన మా చిరునామా

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్** డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్, కన్నావారితోట 4వ లైన్, గుంటూరు – **522 004.**

## సత్యసాక్ష్యాలు

**దైవజనులు శాంతవర్ధన్‌గారు ప్రార్థించినప్పుడు యేసుప్రభువు తమకు చేసిన అద్భుతాలను గూర్చి ప్రజలిచ్చిన బహిరంగ సాక్ష్యాలు**

**"......మీ దేవుడైన యెహోవాను నమ్ముకొనుడి. అప్పుడు మీరు స్థిరపరచబడుదురు. ఆయన ప్రవక్తలను నమ్ముకొనుడి. అప్పుడు మీరు కృతార్థులగుదురు"-2 దిన 20;20**

### 1. కృంగిన స్థితి నుండి గంతులువేసే స్థితికి (పరిక్షల్లో అత్యధిక మార్కులు)

నేను శాంతవర్ధన్ అంకుల్ దగ్గరికివచ్చి ప్రార్థన చేయించుకొన్న తర్వాత నేనుఆత్మీయంగా ఎంతోబలపడ్డాను.నేను డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్షలువ్రాసి గుంటూరులో జరిగే ఆల్‌నైట్ ప్రేయర్‌కు వచ్చాను.తర్వాత నా ఫలితాలువచ్చాయ్. నేను Final year exams చాలా బాగా వ్రాశాను కానీBio-chemistry two-papersలో Fail అయ్యాను.నేను ఎంతగానో ఏడ్చి తర్వాత నేను Sapplimentary కూడా వ్రాయను అని అనుకున్నాను. కానీ మా అమ్మ,నాన్న అంకుల్‌గార్కి ఫోన్‌చేసి పాప 2Papersలో Fail అయినందుకు ఎంతోబాధపడుతోంది Sapplimentary కొరకు సిద్ధపడే విధంగా ప్రార్థించమని కోరారు. అంకుల్ ప్రార్థన ద్వారా నాలో అద్భుతమైన మార్పు కలిగింది.Bio-chemistry two-papers బాగా చదివి exams అప్పుడుకూడా అంకుల్ గారికి ఫోన్ చేసి ప్రార్థన చేయించుకున్నాను. అద్భుతరీతిగా Result కూడా క్రితం సారి వచ్చిన Marks అన్నీ Double marks వచ్చాయి. ప్రతి Subjectలో 80%,90% మార్కులు వచ్చాయి. ప్రార్థించిన అంకుల్ గార్కి నా వందనాలు. దేవునికే మహిమ. ---బ్యూలా,ఏలూరు.

### 2.అద్భుత స్వస్థత

గతనెలలో నాభార్య పద్మావతి ఎంతో అనారోగ్యంతోబాధపడింది ఎన్నోమందులువాడాము. అలోపతి, హొమియోపతి మందులు వాడాము. ఎంతో మంది డాక్టర్లకు చూపించాము. కానీ ఏమాత్రం ఆరోగ్యం కుదుటపడలేదు. పోయిన నెల గుంటూరులోజరిగిన All nigh prayerకు వచ్చి శాంతవర్ధన్ అయ్యగారిని నా భార్య నిమిత్తం ప్రార్థించమని కోరగా వారుఎంతోభారంతో,బలంగా ప్రార్థించారు.అయ్యగారి భారభరిత ప్రార్థన వలన దేవుడునా భార్యను ముట్టి స్వస్థపరచాడు. అయ్యగారి స్వస్థతా ప్రార్థననుబట్టి మా హృదయపూర్వక వందనాలు.దేవునికే మహిమ.

-విక్టర్ ప్రసాద్,కడప.

### 3. గుండె ఆపరేషన్ జయప్రదం

నాకు గుండె ఆపరేషన్ చేయాలని డాక్టర్లు చెప్పగా మేము ఎంతో భయపడిపోయాము.వెంటనే మేము నాభార్య,నా బిడ్డలు శాంతవర్ధన్ అయ్యగార్కి ఫోన్ చేసి ప్రార్థన చేయించుకున్నాము.అయ్యగారు ప్రార్థించి నీవు దేవున్నెరిగిన బిడ్డవు నీకు ఏమీ కాదు ఆపరేషన్ చక్కగా జరిగి ఆరోగ్యవంతంగా తిరిగి వచ్చి ఆల్‌నైట్‌ప్రేయర్‌లో సాక్ష్యం చెప్తావు అని అన్నారు. అయ్యగారి ప్రార్థనా ఫలితంగా దేవుడునాకు ఆపరేషన్ విజయవంతంగాజరిగించి ఆరోగ్యకరంగా వుంచి ఆల్‌నైట్‌ప్రేయర్‌కు తెచ్చి దేవుని నామమహిమార్థం సాక్ష్యమిచ్చుటకు గుంటూరుకు తెచ్చాడు. నా నిమిత్తం ప్రార్థించి, ధైర్యం చెప్పిన శాంతవర్ధన్ అయ్యగార్కి నా వందనాలు, దేవునికే మహిమ కలుగును గాక! ---చంద్రమౌళి,కస్తాల.

### 4.నాకు ఆత్మీయ మేళ్లు-కుమార్తెకు బంగారు భవిత-మరదలికి అద్భుత స్వస్థత

నేను అన్య కుటుంబం నుండి వచ్చాను.నా 9వ సం॥లోనే యేసుక్రీస్తును నమ్ముకున్నాను.నిజమైన దేవుడని నమ్మి బాప్తీస్మం తీసుకున్నాను. కానీ ఇంటిల్లిపాది అన్యులే! గత 8సం॥రాల నుండి శాంతవర్ధన్‌బ్రదర్‌గారు నాకు టి.వి. కార్యక్రమాల

ద్వారా పరిచయం అయ్యారు. బ్రదర్ గారి ఆదరణపూరిత మాటలు,వాక్యం, పాటలు నన్ను యింతవరకు ఆత్మీయంగా నిలబెట్టి ఎంతో బలపరచాయి. నా కుమార్తె 10వ తరగతి అయిపోయిన తర్వాత ఏమి చదవాలోనని అయ్యగారికి ఫోన్ చేసి అడిగితే వారు ప్రార్థించి నీ బిడ్డను దేవుడు ఇంజనీరు చేయబోతున్నాడు. కాబట్టి M.P.C లో Join చేయించు అని దైవ వాక్కును పలికారు. అద్భుతరీతిగా, అయ్యగారి వాక్కు ప్రకారం నా బిడ్డను M.P.C లో Join తదుపరి ఇంజనీరింగ్‌లో చేయడం జరిగింది.

అలాగే నా తమ్ముడు రమేష్ కూడా ఇప్పుడిప్పుడే దేవునిలోకి వస్తున్నాడు. మీరతన్ని రక్షణలోనికి నడిపి బాప్తీస్మం కూడా యిచ్చారు. వందనాలు. శాంతవర్ధన్ అయ్యగారు జరిపించే All nigh prayersకు వస్తున్నాడు. వాని భార్యకు, మా మరదలికి తీవ్రమైన కడుపునొప్పి వస్తే హాస్పటల్‌కి తీసుకొనివెళ్తే డాక్టర్లు ఆపరేషన్ చేయాలి అని అన్నారు.మేము ఎంతోకంగారుతో,భయపడి శాంతవర్ధన్ గార్కి ఫోన్ చేసి ప్రార్ధన చేయించిన తర్వాత మరలా డాక్టర్స్ దగ్గరకువెళ్తే వారుమళ్లీ ఆమెను పరీక్షించి అంతా బాగుగా వుంది లోపల ఆపరేషన్ అక్కర్లేదన్నారు.దేవునికి స్తోత్రము. ప్రార్ధించిన అయ్యగార్కి వందనాలు.

--శ్రీమతి.పద్మజ, పొదిలి.

## 5.ఫోన్‌ద్వారా చేసిన ప్రార్ధనతో తక్షణ స్వస్థత

3 నెలల క్రితం నావొంట్లో ఎంతోఅనారోగ్యంతో బాధపడినాను. హాస్పటల్‌కి తీసుకెళ్లారు నాపిల్లలు.ఎన్నో మందులువాడాను.కానీ ప్రయోజనం లేదు. వెంటనే మాపెద్దపాప శాంతవర్ధన్ అయ్యగార్కి ఫోన్‌చేసి ప్రార్ధన చేయించింది.అప్పుడు శాంతవర్ధన్ అయ్యగారులేరని అమ్మగారు ఎంతో భారంతోప్రార్ధించారట. దేవుడునాకు వెంటనే స్వస్థతనిచ్చాడు.దేవునికే మహిమ కల్గును గాక! మానిమిత్తం ప్రార్ధించినఅమ్మగార్కి వెలలేని వందనాలు.మేము ఎప్పుడుఫోన్ చేసినా,అయ్యగారు,అమ్మగారు ఎంతోస్పందించి మా నిమిత్తం, కుటుంబం నిమిత్తం ఏ సమయమైనా భారంతో,శ్రద్ధతో ప్రార్ధిస్తారు. వారిరువురిని దేవుడునిండుగాదీవించాలని ప్రార్ధిస్తున్నాం.

--శ్రీమతి.నాగేంద్రం, చింతలపూడి.

## 6.గృహ దీవెన

మాకు సొంత గృహం లేదు.సొంత గృహం కావాలని శాంతవర్ధన్ అంకుల్‌కి,ఆంటీకి చెప్పి ప్రార్ధన చేయించుకున్నాను.వారి ప్రార్ధనాఫలితంగా దేవుడు మాకు సొంతగృహాన్ని దయచేశాడు.మా నిమిత్తం ప్రార్ధించినఅంకుల్ గార్కి ఆంటి గారికి వెలలేని వందనాలు. దేవునికి మహిమ కల్గును గాక!

--శ్రీమతి.జ్యోతి, గుంటూరు.

## 7.వివాహదీవెన

మేము చాలా నిరుపేదలం. మాబిడ్డలకు వివాహాలు కాలేదు. మాకు సొంతగృహం కూడా లేదు.ఎంతో బాధలో మేము ఆల్‌నైట్ ప్రేయర్‌కువచ్చి గుంటూరులో శాంతవర్ధన్ అయ్యగారి దగ్గరకువచ్చి ప్రార్ధన చెయించుకోగా నా కుమారుని వివాహం ఘనంగా జరిగింది.దేవునికే మహిమకల్గునుగాక! మాకోసం ప్రార్ధించిన అయ్యగార్కి వేలాది వందనాలు.

---శ్రీమతి.నాగవేణి,రేవేంద్రపాడు.

## 8.ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులో విజయం

దేవుని కృప వలన,అయ్యగారి భారమైన ప్రార్ధన ద్వారా Medical lab technival courseలో విజయం పొందగల్గాను.నా నిమిత్తం ప్రార్ధించిన అయ్యగార్కి నా వందనాలు. కార్యం చేసిన దేవునికి మహిమ కల్గును గాక!

---జాన్ ప్రియరాజ్,నర్సాపురం

## 9.తప్పిపోయిన ఆపరేషన్

మా కోడలికి కడుపులో పుండ్లు లేచినవని చెప్పి డాక్టర్లు ఆపరేషన్ చేయాలన్నారు. కానీ మేము ఎంతోఎంతో వేదనతో

శాంతవర్ధన్ అయ్యగారికి ఫోన్‌చేసి మాకోడలి విషయం చెప్పివారి ప్రార్ధనకోరగా,అయ్యగారు ప్రార్ధించి మీ కోడలికి అపరేషన్ కాదు ఏమీ కాదులే గుంటూరు ఎల్షద్దాయ్ చర్చికి వచ్చిసాక్ష్యమివ్వండి అని చెప్పి మా కోడలి నిమిత్తం ప్రార్ధించారుఅయ్యగారిప్రార్ధనా వాక్కు ఫలితంగా మాకోడలిని డాక్టర్లు తిరిగి పరీక్షించి ఆపరేషన్ అవసరం లేదన్నారు. కడుపులో పుండ్లు తగ్గి పోయినవని అన్నారు. మాకోడలి నిమిత్తం ప్రార్ధించిన అయ్యగార్కి వేలాది వందనాలు.దేవునికే మహిమ. –శ్రీ.ఐజయ్య,కొండపల్లి

## 10. బంధింపబడిన వర్షం

శాంతవర్ధన్‌గారు నా ఫోన్‌కాల్‌కు స్పందించి మాకుమారుని వివాహసమయంలో జోరుగాపడ్తున్న వర్షాన్ని బంధించినారు. ఫోన్‌లోనే వర్షము ఆగిపోవునట్లు మీరు వర్షాన్ని గద్దించి ప్రార్ధించారు.వారి ప్రార్ధనల ఫలితంగా వర్షం ఆగిపోయి నా కుమారుని వివాహం ఘనంగా జరిగింది.వారి విలువ కట్టలేని బలమైన ప్రార్ధనలకు నా హృదయ పూర్వక వందనాలు.దేవునికి మహిమ కల్గును గాక! ---శ్రీమతి.జెమీమా, ఒంగోలు.

## 11. మిగిలిన ఏకైక కిడ్నీకి తక్షణ స్వస్థత

నేను 15 రోజుల నుండి ఎంతో నొప్పితో బాధపడుతున్నాను. ఎందుకంటే నాకు ఎడమకిడ్నీ తీసివేసినారు.ఇప్పుడుకుడి ప్రక్కనవున్న కిడ్నీ దగ్గర చాలా నొప్పితో బాధపడుచున్నాను. హాస్పటల్‌కి వెళ్లాలనిపించలేదు. అలాగే ఆ నొప్పితో నేను వొక సోమవారం 'అద్భుత ఘడియ' టి.వి. కార్యక్రమంను చూసి వెంటనే శాంతవర్ధన్‌గారికి ఫోన్‌చేసి నా ఆరోగ్య విషయం చెప్పి ప్రార్ధనచేయమని కోరాను.అయ్యగారి అద్భుత ప్రార్ధన ద్వారా వెనువెంటనే తక్షణం నాకు నొప్పి తగ్గిపోయింది.తర్వాత హాస్పటల్‌కు వెళ్లి పరీక్ష చేయించుకుంటే అంతా నార్మల్‌గా వుంది అని చెప్పారు. ప్రార్ధించిన అయ్యగార్కి వందనాలు.దేవునికే మహిమ కల్గును గాక! --శ్రీమతి.పుష్పరాగం,హైదరాబాద్.

## 12. పన్నెండు సం॥రాల తర్వాత గర్భధారణ దీవెన

ప్రభువునందు ప్రియ శాంతవర్ధన్ అయ్యగార్కి నమస్కరించి వ్రాయునది మీ టి.వి.ప్రోగ్రాం క్రమముతప్పక చూస్తున్నాను.ముఖ్యంగా నాకు పెండ్లి అయి 12 సం॥రాలైంది.కానీ యింత వరకు సంతానం లేదు. మీ టి.వి. కార్యక్రమములో మీరు చేసిన ప్రార్ధన ద్వారా దేవుడు నాయొక్క గర్భాన్ని తెరిచాడు.నేను ఇప్పుడు గర్భవతిని. మీ ప్రార్ధనలకు వెలలేని వందనాలు. దేవునికి మహిమ కల్గునుగాక! --శ్రీమతి.స్వర్ణలత,అమలాపురం.

## 13.డెంగ్యూ జ్వరం నుండి స్వస్థత

అంకుల్ నాపేరు జి.రత్నమాణిక్యం.నేను టి.వి. క్లబ్ మెంబరుని. నా భర్త పేరు జి.సంజీవి.నా భర్తకు డెంగ్యూ జ్వరం వచ్చి ప్లేట్‌లెట్స్ 13వేలకు వచ్చాయి.ఆ భయంకరమైన స్థితిలో నేనుమీకు ఫోన్‌చేసి ప్రార్ధన చేయించుకోమని నా భర్తకు ఇచ్చాను. నా భర్తకు ఫోన్‌లోప్రార్ధన చేసి దేవా! మరణం నుండి ఈ బిడ్డను తప్పించు అని ప్రార్ధన చేశారు. మేము ప్రార్ధన చేసిన తరువాత కనిగిరి నుండి విజయవాడ హాస్పిటల్‌కు బయలుదేరి వెళ్లాం. హాస్పటల్‌కు వెళ్లినతరువాత డాక్టరుగారు ప్లేట్‌లేట్స్ ఎక్కించాలి డోనర్‌ను చూసుకోమని చెప్పారు.నేనుమాత్రం అంకుల్ ప్రార్ధనచేశారు డోనర్స్ అవసరం లేకుండానే ప్లేట్‌లేట్స్ పెరగాలి ప్రభువా అని ప్రార్ధన చేసుకున్నాను.తెల్లవారిన తరువాత డాక్టరుగారువచ్చి చూసి డోనర్ అవసరం లేదు అని చెప్పారు.ప్రార్ధన చేసిన అంకుల్‌కి నా వందనాలు. గొప్ప స్వస్థతనిచ్చిన ఆ దేవాది దేవునికి స్తోత్రాలు చెల్లించుకుంటున్నాను.

---శ్రీమతి.రత్నమాణిక్యం,కనిగిరి.

## 14.కిడ్నాప్ చేసిన పాప దొరికింది.

మా అన్నయ్య పేరు అబ్రహాం (గురవయ్య) మా అన్న (కూతురు కూతురు) మనుమరాలు కనిపించకుండా పోయింది. మంగళవారం రోజు ఒక అతను ఆ పాప స్కూల్ దగ్గరకువెళ్లి మీ అమ్మకి బాగాలేదు అని చెప్పి పాపను తీసుకొనివెళ్లిపోయాడు. ఆ రాత్రిఅంతా మా అన్న వాళ్లు పాప కోసం వెదుకుతున్నారు. గానీ ఎలాంటి ఆచూకి దొరకలేదు. నాకుచెప్పినపుడు నేను శాంతవర్ధన్ అంకుల్ ఫోన్ నంబర్ ఇచ్చి భయపడకండి. అంకుల్ ప్రార్ధన చేస్తే ఎలాంటి సమస్య అయినా పోతుంది అని చెప్పి ప్రార్ధన చేయించుకోమని చెప్పాను. మా అన్న ఫోన్ చేసి విషయం చెప్పి ప్రార్ధన చేయించుకున్నప్పుడు అంకుల్ ఫోన్‌లో మీ మనవరాలు ఒక గంట లోపు దొరుకుతుంది పాప దొరికింది అని మీకు ఫోన్ వస్తుంది అని చెప్పారు.నెల్లూరులోనే పాప వుంది అని చెప్పారు.అంకుల్‌చెప్పిన టైంకు 15 నిమిషాలు ముందే పాప దొరికింది అని మా అన్నకు ఫోన్ వచ్చింది.ఆ దేవాది దేవునికి వందనాలు. ప్రార్థించిన అంకుల్‌కి మా నిండు హృదయంతో వందనాలు తెలియజేస్తున్నాము.

--శ్రీమతి.సంజీవి,కనిగిరి.

## అద్భుతఘడియ సంవత్సరచందా

కొన్ని వేల మంది నేటి వరకూ ఈ పత్రికను ఉచితంగా పొందుతూనే వచ్చారు. సంవత్సర చందా రూ. 200/-లు తక్షణం చెల్లించమని కొంతమందికి ఉత్తరాలు కూడా వ్రాశాము. ఈ విన్నపం చదివిన వెంటనే పత్రిక సంవత్సర చందా రూ. 200/-లు M.O. పంపించమనవి. లేకుంటే యిదే మీరు అందుకునే ఆఖరి పత్రిక అవుతుంది. - ఎడిటర్

**Good News Messengers** **పరిచర్యలకోసం మీ విరాళాలు**

మీ చెక్కులు, డ్రాఫ్టులు Good News Messengers పేరు మీద క్రింది అడ్రసుకు పంపండి.

**బిషప్ డా॥ M.S. శాంతవర్ధన్ డైరెక్టర్, గుడ్‌న్యూస్ మెసెంజర్స్,**

**ఎల్షద్దాయ్‌చర్చి, 222 కన్నావారితోట 4వ లైన్, గుంటూరు - 522 004.**

## మీరు దీవించబడి, లక్షలాదిమందికి ఆశీర్వాదకారకులుగా వుండేమార్గాలు

- ★ మన అద్భుతఘడియ young partners plan (యువతా పథకం) లో మీ బిడ్డలను చేర్చి పరిచర్య నిమిత్తం 2 వేల రూపాయలను (రెండు కంతులలో సైతం కట్టవచ్చు) పంపి మీ బిడ్డల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోండి. ఆ బిడ్డల 2 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు, పుట్టినతేదీ, చదువు యితర వివరాలు మాకు వ్రాసి పంపండి.
- ★ Good News Messengers వారి House of Hope అనాధశరణాలయంలోని వొక బిడ్డను నెల, నెలా రూ. 600/- లు పంపడం ద్వారా పోషించండి.
- ★ అనంతపూర్ జిల్లా లేపాక్షివద్దగల కంచిక సముద్రం వద్ద నిరుపేద విధవరాలు యిచ్చిన స్థలంలో ఎల్షద్దాయ్ చర్చి భవన నిర్మాణం కై విస్తారమైన కానుకలు పంపండి. దేవుడు మీకు ఇల్లు కట్టిస్తాడు.

**మన House of hope లోని అనాధ బిడ్డలకు పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు,యితర బహుమతులు,యితర సహాయం నిమిత్తం ప్రత్యేకంగా పంచరంగులతో కెలువరించిన <u>2011 నూతన సంవత్సర క్యాలెండర్లు</u> సిద్ధంగా వున్నాయ్**

**ఒక్కో క్యాలెండర్ వెల 30 రూ॥లు (ప్యాకింగ్,పోస్టేజి 20రూ॥లు)**

**పరుచర్య నిమిత్తం 500రకూ॥లు పంపి 15 క్యాలెండర్లు అందుకొని క్రిస్మస్,నూతన సంవత్సర సందర్భంగా మీ బంధుమిత్రులకు ఈ క్యాలెండర్లను బహుకరించి వారికి సంవత్సపర మంతా అనుదిన వ్యాక విందు నందించి దైవాశీస్సులు పొందండి.**

# శక్తిచేతకాదు బలము చేతకాదు

"శక్తి చేతనైనను బలముచేతనైనను కాక నా ఆత్మ చేతనే ఈ పని జరుగునని

## అనుభవ సాక్ష్యాలతో కూడిన దైవసందేశం



బిషప్ డా॥ **M.S.శాంతవర్ధన్** గారు

................

(2010 అక్టోబర్ నెలలో 3 **North eastran states**లో జరిగిన పరిచర్య విశేషాలు)

యేసు ప్రభుని ఆదేశం: "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి."---మార్కు16:15.

ప్రతి సంవత్సరం  కు వెళ్లి సువార్తను ప్రకటించడం ఆనవాయితీగా మారిపోయింది. అన్నట్లు మరచాను చెప్పడం. ఇంత వరకూ ఈ శీర్షిక క్రింద నేను మీకు నా విదేశీ సువార్త పర్యటనలను గూర్చి వివరిస్తూ వన్నాను. ఇండియాలో నేను జరిగించిన పరిచర్యలను గూర్చి కూడా విశేషాలు వ్రాస్తాను. నేను ముందే చెప్పాను నా సాక్ష్యంలోవొక్కోసారి చాలా సంవత్సరాల వెనక్కు వెళ్లిపోతాను. కొన్ని సార్లు చాలా ముందుకొచ్చి మళ్లీ వెనక్కెళ్తుంటాను.ఈ సారి నేను చేస్తున్న పని అదే. ఈ సంవత్సరం అక్టోబర్ నెలలో జరిగిన పరిచర్యను గూర్చి నేను వివరించడానికి ప్రయత్నిస్తున్నాను.

## గత స్మృతులు

**North east india** రాష్ట్రాల్లో సువార్త ప్రకటించడమంటే నాకు చాలా ఆసక్తికరంగా వుంటుంది. ఎందుకంటే అక్కడ పరిచర్య జరిగించడమంటే ఎంతో గొప్ప సవాలుతో కూడుకున్న అంశం. అవి కల్లోలిత ప్రాంతాలు. ఎక్కడ ఎప్పుడు బాంబులు పేల్తాయో తెలియదు. సాయంత్రం 6 గం॥లవుతూనే కొన్నిచోట్ల కర్ఫ్యూ వాతావరణం నెలకొంటుంది.గత సంవత్సరం మణిపూర్‌లోని**Sposts village** లోని వొకపెద్ద హైస్కూల్ గ్రౌండ్స్‌లో రక్తాన్ని గడ్డ కట్టించే చలిలో సభలు జరిగించినప్పుడు ఆ సమయంలో ఉగ్రవాదుల దాడులు ఉధృతంగా జరుగుతుండేవి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిపై ఉగ్రవాదులు గ్రెనెడ్లు విసిరారు. ఆయన ఆశ్చర్యకరంగా తప్పించుకున్నాడు. ఆ దారిలో చుట్టూ వున్న వారికి అపాయం సంభవించింది. గవర్నర్ బంగ్లా ఆవరణలో బాంబులతో నిండిన కారును కనుగొని భద్రతా దళాలు ఆ బాంబులను నిర్వీర్యం చేశాయ్. మేం సభలు ఏర్పాటు చేసిన హైస్కూల్ బలమైన కాంపౌండ్ వాల్‌కు పెద్ద ఇనుప ద్వారాలు వుండేవి. దాన్ని సదా **Lock** చేసి వుంచారు. నేను సభ జరిగిస్తుండగా దుండగులు సభలకు వచ్చినవారు తమ వాహనాలు బయటపెడ్తే వాటిని ధ్వంసం చేశారు. ఆ రాత్రి మా వారు నాకు భోజనం తేవడానికై కోటగోడ లాంటి ఆ భవన ఇనుప తలుపులు తెరిపించి బయటికి వెల్లారు. కానీ భోజనం తీసుకొని పాస్టర్ గారింట్లోనుండీ తిరిగి రావడానికి వారికి కుదరలేదు. నేనలాగే భోజనం కోసం కనిపెడ్తూ గాఢనిద్రలోనికి జారిపోయాను. మధ్యరాత్రి వేళ ఎవో అరుపులు వినిపిస్తే ఉలిక్కిపడి లేచాను. ఎవరో మేమున్న హైస్కూల్ గెస్ట్‌హౌస్‌పైన దాడి చేస్తున్నారు. ఆ హైస్కూల్ కరస్పాండెంట్ కూడా వొక పెద్ద రాజకీయ నాయకుడే.ఇరుపక్షాల కేకలు వినిపిస్తున్నాయ్.నేనైతే ఎటువంటి విపత్తు జరక్కూడదని ప్రార్థిస్తూ అలాగే నిద్రలోనికి జారిపోయాను. ఉదయం లేస్తూనే అంతా ప్రశాంతంగానే వుంది. అల్లరి మూకలెప్పుడూ చీకటిలోనేదాడి చేస్తాయోమో.వేడి వేడి టీ తీసుకొని వచ్చారు నాకోసం. అంత ఉదయాన్నే నన్ను చూడటానికి దాదాపు 90 సంవత్సరాల వృద్ధుడొకరు వచ్చాడు. గత రాత్రి మిక్కిలి బలహీన స్థితిలో తీసుకొని రాబడిన అతనికి నేను ప్రార్థన చేసినట్లు నాకు గుర్తు. ఇప్పుడైతే అతడు కుర్రవానివలె చేతి కర్రని గాల్లో ఆడిస్తూ నాట్యం చేస్తూ వచ్చాడు.అదృష్టవశాత్తు హిందీ తెలిసిన ఆ జిల్లా **Aids project incharhe medical officer** కూడా రావడంతో మణిపూరి భాషలోని అతని సాక్ష్యాన్ని హిందీలోనాకు వివరించాడు.

గత రాత్రి సభకు తన భార్య వచ్చిందని తాను జిల్లాస్థాయి **Medical officer** నేను క్యాంపులోవుండి రాలేక పోయానని తన చిన్న కుమారుడు చాలా రోజులుగా విషజ్వరంతో మంచం పట్టి వున్నాడని మందు మాకులేవి పనిచేయలేదని,**Continuous**గా 104 డిగ్రీల జ్వరం వుంటూ వస్తోందని గతరాత్రి నేను ప్రార్థించియిచ్చిన **Prayer oil** తన భార్య ఆ బిడ్డ వొంటినిండా పూసి రగ్గు కప్పి పడుకో బెట్టిందని, ఉదయాన్నే నిద్రలేచి చూస్తే ఆ బిడ్డ పడకపై లేడని, గాభరాగ అతని కోసం వెదుకుతూ బయటికెళ్తే అతడు ప్రాంగణంలో బంతితో ఆడుకుంటూ కనిపించాడని అది మహాద్భుతమైన స్వస్థత కార్యమని సాక్ష్యమిచ్చాడు.ఆ దెబ్బతో మిగిలిన 2 రోజులు సభలకు ఎటువంటి అంతరాయమూ కలగలేదు. ఆటంకవాదులు కూడా సభలకు హాజరయ్యారని కొందరు చెప్పారు.దేవుని మహిమ ఎటువంటి వారినైనా మార్చివేస్తుంది. అక్కడే నాకు 'జెన్ని' అనే వొక ఇంగ్లీషు మీడియం హైస్కూల్ ప్రిన్సిపల్‌తో స్నేహం ఏర్పడింది. ఆమె స్కూల్లో దాదాపు 1500 మంది విద్యార్థినీ విద్యార్థులున్నారు. ఆమె నాకు మణిపూర్ పరిస్థితిని చాలా వరకు వివరించింది.  వారు స్థాపించారు ఆ హైస్కూల్‌ను. కానీ ఉగ్రవాదుల డిమాండ్లను తట్టుకోలేక ఆ హైస్కూల్ నొక నాగాజాతి వ్యాపారికి అమ్మి వెళ్లిపోయారని తాను**Risk**తీసుకొని తన హైస్కూల్ ప్రారంభంలోజరిగే సమావేశంలోనన్ను ఆహ్వానించి కేవలం 10 నిమిషాలంటే10నిమిషాలే సువార్త చెప్పించాలని ఆశిస్తున్నానని

చెప్పింది. ఆమె తెగించి నన్ను పిలిపించింది. పది నిమిషాలనుకున్న సమావేశసభ దాదాపు 2 గంటలు కొనసాగింది. బలహీనతలతోవున్న కొంత మంది టీచర్లకు, విద్యార్థినీ విద్యార్థుల కోసం ప్రార్థించాను. ఆశ్చర్యకరంగా అనేకులను దేవుడక్కడికక్కడేముట్టి స్వస్థపరచాడు. ఈ వార్త దావానలంలా చుట్టు ప్రక్కల వ్యాపించడంతో కొంతమంది పిల్లల తలిదండ్రులు పరుగుపరుగున వచ్చారు. 'జెన్ని'ని తప్పుపట్టడానికి కాదు. ఆమెను అర్థించి నేను వారిక్కూడా ప్రార్థనలుచేయాలని అడగటానికి. హల్లెలూయా!

జెన్ని కోసం కూడా ప్రార్థించాను. ఆమెకు ఇద్దరుపిల్లలు. అదే స్కూల్లో చదువుతున్నారు. దాదాపు ఆమెకు 36 ఏళ్లుంటాయేమో. ఎప్పుడూ నవ్వుతూనే వుంటుంది. ఆమె భర్త చాలా కాలం క్రితం చనిపోయాడు. తన కోసం ప్రత్యేకంగా ప్రార్థించమని నా చేయి పట్టుకొని అర్థించింది. అలాగేచేయి పట్టుకొని ప్రార్థిస్తుండగా అమెనవ్వుల వెనుక దాగిన దు:ఖసాగరం కట్టలుతెగి ఎడతెగని కన్నీటి రూపంలోబయట పడింది. ఆమె వెక్కి వెక్కి ఏడుస్తోంది. 'నాకు శాంతి లేదు, సమాధానం లేదు. ఎన్నో సమస్యలు, ఎన్నెన్నో వేదనలు. చనిపోవాలనిపిస్తుంది. పిల్లలను బట్టి, వారికోసం మాత్రమే బ్రతుకుతున్నాను' అంది కన్నీరు తుడుచుకుంటూ, దు:ఖాన్ని దిగమ్రింగుతూ!

'జెన్ని! నీ పిల్లల కోసం కాదు. చివర్లో వారు మనలను   చేయొచ్చు. ప్రభుని కోసం బ్రతుకు. అప్పుడు నీ జీవితానికొక సార్థకత, ధ్యేయమనేవి ఏర్పడ్తాయ్. ప్రభువు నీ విషాదాశ్రువులను, ఆనందాశ్రువులుగా మార్చివేయగలడు. ఇప్పటి నుండి మనసారా నీకోసం ప్రార్థిస్తుంటాను. నీ భయంకరమైన మనోవేదనను బట్టే నీకు ప్రస్తుతమున్న శరీర బలహీనత. ప్రభువు యిప్పుడే ముట్టి నిన్ను స్వస్థ పరుస్తున్నాడు. అని చెప్పి ఆమె కోసం ప్రార్థించాను. అప్పుడే ఆమె తన జీవితాన్ని సంపూర్ణంగా సమర్పించుకుంది. ఎప్పుడు కృంగుదల వచ్చినా నాకు **Phone** చేస్తుంది. ఆత్మనన్నెప్పుడు నడిపించినా సమయంతో నిమిత్తం లేకుండా **Phone** చేస్తాను. మీతో మాట్లాడ్తే నాకెంతో ఆదరణ కలుగుతుంది. వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్లుంటుంది. పెద్ద పెద్ద కొండలు, పర్వతాల్లాంటి సమస్యలు చిన్న చిన్న ఇసుక రేణువుల్లా కనిపిస్తాయ్' అంటుంది. నేను నవ్వుతాను. నీకోసం ప్రార్థన తప్ప నీకే సహాయం నేను చేయడం లేదు జెన్నీ' అంటాను యదార్థంగా. మీరు నన్ను జ్ఞాపకముంచుకొని ప్రార్థించడమే పదివేలు. ఎప్పుడు  చేసినా విసుక్కోకుండా యితరులతో చేయించకుండా మీరే  గా  లోని కొచ్చి మాట్లాడి ఆదరించడం నాకు దేవుడిచ్చిన మహా గొప్ప అదృష్టంగా భావిస్తాను! ఇంతకు మించి నాకేం కావాలి? మీ ఆరోగ్యం జాగ్రత్త సుమా! మీరు కలకాలం ఆయురారోగ్యాలతోజీవించాలి నాలాంటి వారి కోసం, నేను సదా మీకోసం ప్రార్థిస్తున్నాను సుమా! పిల్లలు మిమ్మునడిగినట్లు చెప్పమంటున్నారు' అంటుంది. నా కోసం, కుటుంబం కోసం పరిచర్య కోసం మనసారా ప్రేమతో ప్రార్థించే వారికన్నా మిన్నయైన ఆస్తి ఏముంది ఈలోకంలో?

తన స్వంత కుకీ జాతి టెర్రరిస్టుల నుండి ఆమె ఎదుర్కొన్న బెదిరింపులు, దాడులు, అవమానాలు కష్టాలు వర్ణనాతీతం. ఆరోగ్యం, ఆనందం, ధైర్యం పూర్తిగా హరించుకొనిపోయిన స్థితిలో ఆయె మన సభలకు వచ్చి జీవాన్ని పొందుకుంది. జీవితంపై తిరిగి ఆమెకు ఆశలు చిగురించాయ్. మీరెంతో నిజాయితీగా చేసే ప్రార్థనలుతప్పక వింటాడు. మీ  ప్రార్థన అందుకున్న వెంటనేనా జీవితంలో అద్భుతాలు జరుగుతాయన్న సత్యం నాకు బాగా తెలుసు. మీరు దేవుని ప్రవక్త. భాదితుల పాలిటి ఆశాకిరణం అని ఏవేవో మాట్లాడ్తుంది. కానీ ఇదంతా కేవలం దేవుని కృప అని ఆమె ప్రశంసలకు పూర్తిగా నేను అపాత్రున్ననే ఎప్పుడూ నమ్ముతాను. అదే విషయం వారికి చెబుతానుకూడా.

ఆసియాలోవున్న వారందరూ పౌలును విడిచిపోయి పౌలు భక్తుడు రోమా జైలులో మ్రగ్గిపోతున్నప్పుడు ఒనేసిఫోరు అతన్ని కలుసుకొని అనేక పర్యాయాలు ఆదరించాడంటే ఎంత గొప్పసంగతో యిప్పుడు నాకర్థమవుతుంది. (1తిమోతి1:15-18). ఎంతో పని వత్తిడిని బట్టి, అనేక సమస్యలను బట్టి, అనేకుల సమస్యలను సంధించి ప్రార్థిస్తుండడాన్ని బట్టి వొకరకమైన ఆత్మీయ నిస్సారత అత్మలోఎదురైనప్పుడు గొప్ప గొప్ప దైవజనులకు సహితం తమను నిజంగా అభిమానించి, ప్రేమించి ప్రశంసించి ప్రార్థించేవారి నిష్కల్మషమైన స్నేహం ఎంతైనా అవసరం. వారు పురుషులు కావచ్చు, స్త్రీలు కావచ్చు, పిల్లలు కావచ్చు, పెద్దలు కావచ్చు. అది నా అనుభవం మరియు వ్యక్తిగతమైన అభిప్రాయం. అస్సాంకొన్ని సంవత్సరాల క్రితం మొట్ట మొదటి సారి నేను ఈశాన్య రాష్ట్రాలకు వెళ్లినప్పుడు ముందు అస్సాం రాష్ట్రానికి వెళ్లాను. అని పిలువబడే  లో రాష్ట్రాలకిది ముఖ ద్వారం వంటిది. అక్కడ కొచార్ జిల్లాలో మారుముల ప్రాంతాన వున్న నిరుపేద ప్రాంతమైన చుర్‌చాన్‌పూర్‌లోని కొన్ని తెగల నాయకులు (**Tribal leaders**) తమ కొండజాతి ప్రజల మధ్య మంచి ఉజ్జీవం రగిలించగలసేవకులు రావాలని ఎంతో భారంగా ప్రార్థించారట. ఆ ఉద్యమ సంస్థ నాయకుడు జాన్ జోమ్లింగ్టన్ యాధృచ్చికంగా వొక  పత్రికలో నా ఫోటో పేరు చూచి ఆ పనికి దేవుడు నన్ను వారిమధ్యకు పంపుతున్నాడన్న నమ్మికతో నా ఫోన్ నంబర్ కనుక్కొని నన్ను సభలకు ఆహ్వానించాడు. వారేమి ఆర్థికంగా యిచ్చే స్థితిలో లేరని మేమే మాస్వంత ఛార్జీలు పెట్టుకొని వచ్చి వారి మధ్య సేవ చేసి వెళ్లాలని చెప్పాడు. నాకేమి అర్థం కాలేదు మొదట్లో. కానీ ప్రార్థన చేస్తుండగా అది దేవుని చిత్తమని గ్రహించి వొక బృందంగా వెళ్లి వారి మధ్య సేవచేశాం.

ఉగ్రవాదుల బాంబుల వలన పేలిపోయిన వంతెనల స్థానంలో వెదురు బొంగులతో నిర్మించిన బ్రిడ్జి మీద యవ్వనస్థులు తమ భుజాల మీద నది పాయ అవతలి వేపుకు మోసికొని వెళ్లేవారు. నన్ను కాలు భూమిపై పెట్టనిచ్చేవారు కాదు. చాలా అపురూపంగా నన్ను, మాబృందాన్ని చూసుకునేవారు. కొండలు లోయలలో నుండీ సభలు జరిగే ప్రాంగణానికి బిడ్డలను వీపునకుండే జోలెలలో  పెట్టుకొని స్త్రీలు, వారి పురుషులు తరలి వచ్చేవారు. ఎక్కువ మంది అస్సాం టీ తోటలలో పనిచేసేవారు. అందరూ నిరుపేద కూలీలే. ఎవరికి స్వంత భూమి వుండేదికాదు. వారి భాషలో నా సందేశాలను వింటూ దేవుని వాక్కులువింటూ అఖస్మాత్తుగా ఏడ్వడం ప్రారంభించేవారు. నేను ప్రసంగం ముగించే సమయానికి ఆ కొండ మీది

ఆలయమంతా కేకలతో,ఏడ్పులతో మార్మోగిపోయేది.పరిశుద్ధాత్ముడు వారిమీదికి దిగిరాగానే నేలపై పడిపోయి గుండెలు బాదుకుంటూ పాపాలువొప్పుకొనేవారు. వారిలోఒకరిద్దరు ఉగ్రవాద ఉద్యమంలో పని చేసిన వారుకూడా వుండేవారు.అలాంటి ఉజ్జీవం ఎన్నడూ తమమధ్య జరగలేదని సాక్ష్యమిచ్చారు. నేను రాత్రి11 గంటలకు సభ ముగించి నా విడిదికి వెళ్లిపోయినా,తెల్లవారు ఝాము 5 గంటల వరకు ఆలయంలో వారి ప్రార్థనాఆక్రందనలు,స్తుతి కేకలు నాకు వినబడుతూనే వుండేవి.

రెండవసారి నేను వెళ్లినప్పుడు **Bible** కాలం నాటి అద్భుతాలుజరిగాయ్.నేను ప్రార్థించిన తర్వాత అనేక సంవత్సరాలు నడుమువొంగిన వృద్ధుడు,ఎంత మాత్రం నడవలేని ఆ వయో వృద్ధుడు స్వస్థపడి శరీరం నిఠారుగా అయి గూని వీపు అదృశ్యమై పరిగెత్తడం చూసి అందరూ ప్రత్యేకంగా నేనుసైతం ఆశ్చర్యచకితులమై దేవుని స్తుతించాం.

ఎంతో రోగగ్రస్తురాలిగా ప్రార్థనకు తేబడిన 12 ఏండ్ల బాలిక సొమ్మసిల్లి కోమాలాంటి స్థితికి వెళ్లిపోగా చనిపోయిందని అందరూ భీతి చెందారు.నాకేం చేయాలో తోచలేదు. ఆత్మ నన్ను ఆబిడ్డను కౌగిలించుకొమ్మన్నాడు.(మరణించిన బిడ్డ మీద ఎలీషా చాచుకొని పడుకున్నప్పుడు) నాలోనుండి ఏదోశక్తి వెళ్లిపోతున్నట్లు నేను **Feel** అయ్యాను. నాలో **Sugar down** అయిపోతుందేమో అనిపించి బాగా చక్కెర వేసిన **Tea** తెమ్మని చెప్పి త్రాగడం మొదలుపెట్టాను. అంతవరకూ పూర్తిగా అచేతనంగా పడివున్నబిడ్డలో జీవంప్రవేశించి లేచి కూర్చొంది. వెంటనే ఆ బిడ్డకు **Tea** త్రాపించగనే పూర్తిగా బలం పుంజుకొని లేచి నిలబడింది,దేవునికి స్తోత్రం .హల్లెలూయా! అక్కడి ప్రాంతం వారి నమ్మిక, అక్కరను బట్టి దేవుడు **Bible** కాలం నాటి అద్భుతాలను జరిగించాడు. ఆ కొండజాతి ప్రజలతోపాటు అనేకమంది బెంగాలీలు, (ఉద్యోగస్థులు),గుజరాతీలు,(వ్యాపారస్తులు),ముస్లీంలు, బంగ్లాదేశీయులు(అక్రమంగా వచ్చి మనదేశంలో నివాసముంటున్నవారు) సైతం ఈ సభలకొచ్చి దేవునిమహిమను చూడడం నాకు అత్యంత ఆనందాన్ని,ఆశ్చర్యాన్నికలుగజేసింది.

## ఈ సారి అస్సాం సభలు

**North east**లో మా సభలేర్పాటు చేసే పాస్టర్ జొమ్లింగ్టన్ యెరూషలేం యాత్రకు వెళ్లిపోవడాన్ని బట్టి,ఈ సంవత్సరం ఫిబ్రవరి నెలలో నా రెండు కిడ్నీలు పూర్తిగా ఫెయిలై తిరిగి కేవలం ప్రభుని కృపవలన అత్యాశ్చర్యకరంగా స్వస్థపరచబడడం (పూర్తిగా**Fail** అయిన కిడ్నీలు తిరిగిపుంజుకొని పని చేయడం వొక గొప్పవింత అని ఖచ్చితంగా చెప్పవచ్చును – అంతా కేవలం దేవుని కృప) ఈ సారి అంతదూరం అన్ని రోజులు ఏ సౌఖర్యాలు లేని ప్రాంతాల్లో కూడా గడపడం సబబా అనిపించింది నా**Natural mind**కు.కానీ త్రిపురరాష్ట్రం నుండి, నాగాలాండ్‌రాష్ట్రం నుండి నాకు ఆహ్వానాలు వచ్చాయ్.**I.A.S.**ఆఫీసర్‌గా పనిచేసి రాజీనామా చేసి మధ్యప్రదేష్‌లో సేవ చేస్తున్న శ్రీ.వెంకట్రావ్ పౌలోస్ గారు తన భార్య మేఘాలయ నివాసి అని పూర్వం లోక్‌సభ డిప్యూటి స్పీకర్‌గా పనిచేసిన **G.D.Swell** గారికి ఆమె బంధువురాలని నాకు తెలియజేశాడు.కానీ అక్కడి పాస్టర్లు నాకనువైన తేదీలు గాక వేర్వేరు తేదీలివ్వడాన్నిబట్టి నేను అస్సాంలోని గౌహతిలో చాలా రోజులు వూరకనే గడపాల్సిన పరిస్థితులేర్పడ్డాయ్. నాకు చాలా చికాకనిపించి మొత్తం **North east India** సభలీసారి **Cancel** చేయాలనిపించింది నాకు. కానీ **Nagaland** లో గతసంవత్సరసభలు చూసిన యింకొక 2 సంస్థలు(వొక సౌవర్తిక సంస్థ మరియు **Newlife Bible college**) ఏర్పాటుచేసిన వారంరోజుల సభలకు ముందే **Green signal** యివ్వడాన్ని బట్టి వారు సభలేర్పాటు చేసేశారు.నేనైతే వొకతోడు తీసుకొని (జేకి నా వెంబడి వచ్చాడు) విమానంలోవెళ్లక తప్పదు. అయితే మా**Train cum bus party** దాదాపు 16 లేక 18 గంటలు కొన్ని సార్లు 22 గంటలు ప్రయాణం చేస్తేనే **Destination** చేరుకోలేని స్థితి ఏర్పడింది.దాంతో త్రిపుర అగర్తాల సభలకు చివరి క్షణంలో రానని చెప్పేసరికి వారుచాలా చాలా తల్లడిల్లిపోయారు. అక్కడ జాతీయస్థాయి సెమినార్ ఏర్పాటుచేసిన డాక్టర్ దంపతులు చాలాచాలా అంగలార్చారు. డాక్టర్ చేతన్ భార్య గొప్ప ప్రవక్తిని. గత సంవత్సరం సభలకొచ్చి వొక **Speaher** ను ఆరోజుతిరిగి అతడు షిల్లాంగ్ వెళ్లి పోతుంటే,ఈ రోజు వెళ్లొద్దు! 'నీవీ రోజు ప్రయాణిస్తే మరణిస్తావని' ప్రవచించి చెప్పినా వొక **Boulder** (కొండచరియ) విరిగి పడి అతన్ని కొట్టివేయగా అతడు తన **Car**తోసహా ప్రక్కనేవున్న జలప్రవాహంలోపడి కొట్టుకుపోయాడు. చివరికతని శవం బంగ్లాదేశ్‌లో లభ్యమైంది.

అంతటి గొప్ప దైవాత్మ కలిగిన దంపతులేర్పాటు చేసిన సభలకు వెళ్లలేకపోయినందును బట్టి నేనుకూడా చాలా విచారించాను.దేవుని చిత్తమైతే వచ్చేసంవత్సరం వెళ్తాను. ప్రార్థించండి.

అస్సాంలో వూరికనే వేచియుండాల్సిన అవసరం లేకుండా దేవుని చిత్తాన్ని బట్టి 39 సంవత్సరాల క్రితం అక్కడ చిరుద్యోగులనిమిత్తం ఏర్పాటైన వొక చిన్న తెలుగుసంఘంలో ఆ వారం సభలేర్పాటయ్యాయ్. రైల్వేలో చాలా చిన్న చిన్న ఉద్యోగులు ఏర్పాటుచేసుకున్న నిరుపేదసంఘమది. తమంతకుతాముగా పెద్ద పెద్ద సభలేర్పాటు చేసి పెద్ద పెద్ద ప్రసంగీకులను పిలిచే ఆర్థికస్థోమత లేనివారం మేమని వారు చెప్పారు. కానీ సభ లేర్పాటు చేయాలి. సంఘంలో ఉజ్జీవం రావాలి అనే ఆశ మాత్రం బహుగా కలిగి విరివిగా ఆసక్తితో ప్రార్థించిన బాప్టిస్ట్ సంఘమది. అందుకేనేమో దేవుడు మా బృందంతో మొదటే ఆసంఘంలో సభలేర్పాటు చేయడానికి వొకప్పుడక్కడ (**Chief Rly Officer Materials**) గా పనిచేసిన ఉన్నత **IRTS** రైల్వే అధికారి శ్రీ.**P.**రత్నరాజుగారిని వాడుకున్నారు.వాని కోరిక మీద నేను ఆసంఘంలో **Contact person** ద్వారా (వారిపేరు కూడా రాజుగారే) ఆ సంఘంలో ఆ వారం నా బృందంతో కలిసి సభలేర్పాటు చేశాను.ఆ సభలకు వెస్ట్ బెంగాల్‌లోని పలుప్రాంతాలనుండీ,నాగాలాండ్ నుండి సుదూర

ప్రాంతాల నుండి అస్సాంలోని చాలా ఊర్ల నుండి వచ్చి యవ్వనస్తులు ఈ సభలలో పాల్గొనడం నాకు చాలా ఆశ్చర్యమనిపించింది.

గౌహతి పట్టణమంతా ప్రతి వీధి కూడలిలో దసరా దేవిఉత్సవాలు జరుగుతున్న సమయమది. క్రైస్తవసభలకు కనీసం సరిపోయినన్ని లైట్లు, స్టేజి సామాగ్రి సైతం లభ్యంకాని పరిస్థితుల మధ్య ఆ రైల్వే ఏరియాలోవున్న బాప్టిస్ట్ సంఘపెద్దలు ఎంతో కష్టానికోర్చి ఏర్పాటు చేసిన సభలు దేవుడు తన మహాకృపతో విజయవంతం చేశాడు. ఈ సభల్లో అనేకులు తమ జీవితాలను సంపూర్ణంగా ప్రభునికి సమర్పించుకున్నారు. పరిశుద్ధాత్మ ఉజ్జీవాన్ని రుచిచూశారు. ప్రతి వొక్కరు పరిశుద్ధాత్మ అందలి ఆనందమంటేఏంటో అనుభవపూర్వకంగా రుచిచూశారు.

వరంగల్ నుండి వచ్చిన దంపతులు ఈ సంఘంలో కాపరత్వం జరిగిస్తూ మంచి పరిచర్యను జరిగిస్తున్నారు. పాస్టర్‌గారి భార్య ఆనాటి సభకొస్తూ 'దైవిక స్వస్థతలు' అని చెప్పబడేసభలలో ఆంధ్రలో కూడా తాను పాల్గొన్నానని, కానీ నిజంగా స్వస్థతలు జరుగుతాయా అనే అంశం మీద తనకంత నమ్మికలేదని పాస్టర్ గారితో అని వచ్చి సభలలోకూర్చున్నది. ఆ రోజే తన ప్రక్కన తీసుకొని వచ్చి కూర్చుండబెట్టిన వొక పక్షవాత రోగి నేను స్టేజి పై నుండీ ప్రార్థిస్తుండగా స్వస్థపడి నడవడంచూసి నివ్వెరపోయింది. ఆమె ఆక్షణమే ఆ అద్భుతాన్నిచూస్తూ ఆత్మాభిషేకాన్నిపొంది పాస్టర్‌గారి సతీమణి తమ వద్దవున్న ఏకైక చిన్న బంగారువస్తువు మెడలోని తాళిబొట్టును మన పరిచర్యకివ్వడానికి ముందుకొచ్చింది.

## తొలి శోధన

వాస్తవానికి ఈ సంవత్సరం నాగాలాండ్‌లో సభలు జరపడానికే నాకు ఆహ్వానం వుంది. త్రిపుర, మణిపూర్ రాష్ట్రాల్లో కూడా ఆహ్వానాలు వున్నా ఈ సారి పోలేనటువంటి స్థితి. ఎటూ నాగాలాండ్ వెళ్తున్నాననే సరికి వెంకట్రావ్ I.A.S గారు షిల్లాంగ్‌లో సభలేర్పాటు చేస్తానని ముందుకొచ్చారు. సరేనన్నాను. కానీ అంతకు ముందు నేను షిల్లాంగ్ ఎప్పుడూ వెళ్లలేదు కాబట్టి అక్కడి వారెవ్వరూ నాకు తెలీదు అలాగే నన్ను గూర్చి వారికి తెలియదు. మేఘాలయ రాష్ట్రంలో 2 చోట్ల సభలేర్పాటు చేశారు. కాబట్టి వొకేవిడత వొకేవారం ఆ సభలు నిర్వహించడానికి వీలులేక పోవడంతో2 సార్లు ఆ సభల తేదీలు అటూ యిటూ మార్చడంతో నా ప్రాణం విసిగి సభలక్కడ రద్దుచేసిపడేయాలన్న చికాకు కలిగింది. మిక్కిలి శాంతస్వరూపుడు సువార్త నిమిత్తం దేవుని సేవకై జైలుకెళ్లి వచ్చిన నామిత్రుడు వెంకట్రావ్ I.A.S ముఖాన్ని గుర్తు తెచ్చుకున్నప్పుడల్లా నాకోపం చప్పున చల్లారిపోయేది. హైదరాబాద్ నుండి కలకత్తా మీదుగా గౌహతి వెల్లడానికి విమానం టికెట్లు బుక్ చేసుకొని నేను, జేకి షంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లాం. విమానం యింకా Air Port లోనేవుంది. అది బయల్దేరడానికి యింకా అరగంట సమయం వున్నా మేము కొత్త రూల్స్ ప్రకారం గంటముందు Air Port కు రాలేదనే నెపంతో King fisher విమానం వాళ్లు కొన్ని వేల రుపాయలు విలువ చేసే మా టికెట్లు రద్దు చేసేశారు. నాకు ఎక్కడలేని కోపం వచ్చింది. క్రైస్తవులంటే అన్యాయాలను సహిస్తూ నోరు మూసుకొనిపడివుండే వారని ప్రతీతి. అవును! మనం వధింపబడిన గొర్రెలం, వధకు సిద్ధమైన గొర్రెలం(రోమా8:36-37).

నాకు అఖస్మాత్తుగా అమెరికాలో నేనొకసారి విమానం ఎక్కబోయేసరికి విమానం తలుపు మూసివేయబడి కదలడానికి సిద్ధమైన విషయం గుర్తుకొచ్చింది. లాంజ్ తలుపులు మూసివేయడంతో నేను నిరాశగా వెనుదిరుగుతుంటే అక్కడి అధికారి నన్ను వెనక్కుపిలిచి కదుల్తున్న విమానాన్ని ఆపించి ప్రత్యేక సదుపాయం చేసి నన్నెక్కించాడు. నా మూలంగా విమానం 15 నిమిషాలు ఆలస్యంగా బయల్దేరింది. ఎవరా ఈ ప్రత్యేక వ్యక్తి అన్నట్లు ప్రయాణీకులందరూ నన్ను కల్లప్పగించి చూశారు. అక్కడి అధికారులంత సహాయం చేయాలి Consumers కు అనే తపన కలిగి వుంటారు. ఇక్కడైతే తర్వాత విమానం అవే టికెట్లతో ఎక్కే వీలుకూడా లేకుండా చేశారు.

వెంటనే యింకొక విమానంలో కొత్తగా టికెట్లు కొనుక్కొని వెళ్దామంటే వెంటనేటికెట్లు కావాలంటే 40 వేల రూపాయల పైమాటే అన్నారు. ఉసూరుమంటూ తిరిగి హొటల్ గది కెళ్లిపోయాం. నేను ఎప్పుడూ Air tickets కొనే సంస్థకు ఫోన్ చేస్తే వారు కూడా వెంటనే మరుసటి రోజుకైనా టికెట్లు కావాలంటే 30 వేల రూపాయల చిల్లర అవుతుందన్నారు. ఏం చేయాలో తోచలేదు. నాకంత ఖర్చుపెట్టడం ఇష్టం లేదు. ట్రిప్పు cancel చేద్దామంటే already మా బృందం trainలో బయల్దేరి వెళ్లిపోయారు.

లోలోనే ప్రార్థిస్తూ మౌనంగా వుంటే ఆత్మలో చాలా సంవత్సరాల క్రితం నాకు అమెరికా టికెట్లు book చేసే విజయవాడ అమ్మాయి గుర్తుకొచ్చింది. చూస్తే ఆమె నంబర్ ఫోన్లోనే వుంది. ఆమెకు phone చేస్తే మరుసటి రోజు ఢిల్లీ మీద గౌహతి వెళ్లడానికి కేవలం 17 వేలరూపాయలకే నాకు,నాకుమారునికి Air tickets book చేసింది. ఆత్మనింపుదల వుంటే సరిపోదు. విపత్కర సమయాల్లో నింపాదిగా ఆత్మ నడుపుదల కొరకు కూడా కనిపెట్టాలి. అంతకు ముందు సభలు జరిపించిన వారు 30 వేల రూపాయల కానుక పంపారనేవార్త ఇంటినుండి వచ్చింది. వెంటనే విజయవాడకు పంపి టికెట్లు కొనమని చెప్పాను. అస్సాం సభలు ప్రారంభమయే రోజు సరిగ్గా సమయానికి మేము గౌహతి నగరం చేరాము.

మేఘాలయ రాష్ట్రంలోని షిల్లాంగ్‌లో వెంకట్రావ్ I.A.S గారు వొక చోట సభలేర్పాటు చేయాలనుకుంటే 2 చోట్ల ఇద్దరు పాస్టర్లు చెరీ మూడురోజులు మహాసభలేర్పాటు చేశారు. వొకాయన పెద్ద ఆడిటోరియంలో సభలేర్పాటు చేస్తే యింకొకాయాన తన చర్చి ప్రాంగణంలోనే మహా సభలేర్పాటు చేశాడు. ఏదేమైనప్పటికీ ఆ సభలకు సుదూర ప్రాంతాల నుండీ నది దాటి కొన్నిమైళ్లు నడచిరావడం చాలా ఆశ్చర్యకరమైనవిషయం. మేఘాలయ రాష్ట్రం నిజంగానేదాదాపు క్రైస్తవ రాష్ట్రంగానే చెప్పవచ్చును. ఆదివారమైతే దాదాపు కొట్లన్నీ మూతబడ్తాయ్. షిల్లాంగ్ tourist centre. చాలా అందమైన నగరం. మహా భయంకరమైన ఎత్తులు,లోతులు వున్న నగరం. ప్రధమంగా హెచ్చుగా ప్రెస్బిటేరియన్లున్న రాష్ట్రం.

సభలేర్పాటు చేసిన పాస్టర్లొక మాట చెప్పారు. కర్ణాటక రాష్ట్రంలో వున్న పెద్ద సేవకుడు వచ్చి తమకు విస్తారమైన ఆర్థిక సహాయం చేయడాన్ని బట్టీ ఆయనకు తాము చాలా పెద్ద సభలేర్పాటు చేశామని నేనుకూడా అలాచేయగలనని నమ్మామని చెప్పారు.నాకు చాలా నవ్వొచింది.వెండి,బంగారులు మా వద్ద లేవు మాకుకలిగినదే నీకిస్తున్నామని శృంగారమనే దేవాలయం వద్ద పేతురు,యోహాను కుంటి భిక్షకునితోచెప్పిన రీతిగా(అపో.కార్య.3:1-10).నేను కూడా వారితో దాదాపు అలాగేచెప్పాను.

'మీకు పెద్ద పెద్ద డబ్బు సంచులిచ్చి సభలు ఏర్పాటు చేసుకొనే ఆర్థిక స్తోమత నా వద్దలేదు. అలాంటి అవసరత కూడా నాకులేదు. పోతే మా స్వంత ఖర్చులతో టికెట్లు కొనుక్కొని కావలిస్తే మా భోజనం మేమే కొనుక్కొని మా బసకయ్యే ఖర్చు కూడా మేమే పెట్టుకొని ఉచితంగా సేవ చేసి వెళ్తామని చెప్తే వారు నివ్వెర పోయారు. సభలు ప్రారంభమైంతర్వాత వారికి విషయం అర్థమైంది.వారు ఎదురుచూడని ఉజ్జీవజ్వాలల అగ్ని వారి మధ్య కురిపించబడింది.

ఆత్మ తాకిడికి అల్లల్లాడుతూ ప్రజలు కుర్చీలలో నుండి నేల పైకి కూలిపోయారు.గుండెలు బాదుకుంటూ పాపాలు వొప్పుకుంటూ బిగ్గరగా ఏడ్వడం ప్రారంభించారు.వారి రోదన ధ్వనులు మిన్నంటాయ్.ఆ సభలేర్పాటు చేసిన సంఘకాపరులకు విభ్రాంతి కలిగింది. ప్రజలు నేలపై దొర్లడం ప్రారంభించారు. అనేక మందిలోని పాతాళశక్తులు వారిని విడిచిపోతుండగా వారు దైవికస్వస్థతను కూడా అందుకున్నారు. అరగంట దాటితే ప్రసంగం వినలేని వారు ఏకధాటిగా 2 గంటల సేపు నేను పాడ్తూయిచ్చిన దైవ సందేశాలను చెవులు రిక్కించుకొని మరీ విన్నారు. ఒకరోజు పరిశుద్ధాత్మ యందలి ఆనందం పెల్లుబుకగా వచ్చినవారందరూ పిల్లలు,పెద్దలు సైతం సంతోష సునాదస్వరం వినిపిస్తూ చాలాసేపు నాట్యాలు చేశారు.

## మేఘాలయ హెూం మినిస్టర్ కూతురు సమర్పణ

మేఘాలయ రాష్ట్ర home minister కుమార్తె ఈ సభలలో తనజీవితాన్ని ప్రభునికి సంపూర్ణ సమర్పణ చేసుకొంది.ఆమె మా బృందానికి మొదటి రోజే వొక పెద్దహొటల్లో అద్భుతమైన ఆతిధ్యమిచ్చింది. మా వెనువెంటే తిరుగుతూ ఎంతో ప్రేమ అప్యాయతలతో, తగ్గింపుతో సేవచేయడం చూసి చాలా ఆశ్చర్యపోయాను. పెద్ద పెద్ద ప్రభుత్వాధికారులు, వ్యాపారవేత్తలు సభలకు వచ్చి ఎంతో తగ్గింపుతో మోకరించి ప్రార్థనలు చేయించుకోవడం నిజంగా నన్ను చాలా అబ్బురపరచింది. 18 లారీలుండే వొక వ్యాపారవేత్త మా బస ఖర్చులన్నీ భరించడమేకాకుండా మేము మాబృందం గౌహతికొచ్చి నాగాలాండ్ బయల్దేరడానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ స్వయంగా ఏర్పాటు చేయడమేగాక షిల్లాంగ్ నుండీ ఆయనే స్వయంగా అస్సాంలోని గౌహతినగరం వరకూ వచ్చి వదలిపెట్టాడు.

## తీవ్రమైన గుండె నొప్పి

షిల్లాంగ్‌లో రెండవ చోట సభలు జరిగిన సంధర్భంలో ఆ పాస్టర్‌గారు వొక రోజు ప్రపంచంలోనే అత్యంత వర్షం కురిసే చిరపుంజి ప్రాంతాన్ని చూడటానికి తన సంఘ సభ్యులకు చెప్పి 2కార్లు ఏర్పాటుచేశాడు.నాకైతే పెద్ద ఆసక్తి లేకపోవడంతో కారులో నుండీ దిగనేలేదు పిల్లలే దిగి చూశారు. అయితే దాదాపు బంగ్లాదేష్ సరిహద్దులవరకూ వెళ్ళొచ్చాం. సభకు ఆలస్యమైందని కారు తోలే వ్యక్తి 120 మైళ్ళ స్పీడుతో కారు తోలడంతో కారు ఎక్కడ మధ్యలోనే విరిగి ముక్కలైపోతుందో ఎంత మందిని చంపుతుందో అని చాలా భయపడ్డాన్నేను.వొళ్లంతా భయంకరమైన కుదుపులతో లోయల్లో,కొండల్లో దద్దరిల్లి పోయింది. మరుసటి రోజు సభ సమయానికి తీవ్రమైన గుండె నొప్పి వచ్చింది.అంత భయంకరమైన చలిలో ముచ్చెమటలు పోశాయ్. ఎడమ చేయి విపరీతంగా సలపడంతో నేను నావిడిదిలోనే నిలిచిపోయాను. రావ్‌గారితో సందేశమిప్పిస్తాం ఈ రోజు మీరు rest తీసుకోండి అని అందరూ వెళ్లిపోయారు.Johnson మాత్రం వున్నాడు. అలాగే విపరీతమైన నొప్పితో విలవిలలాడి పోతూనే వొక నిర్ణయం తీసుకున్నాను.వొక faith step వేశాన్నేను.

అంత భయంకరమైన బాధలో కూడా బట్టలు మార్చుకొని car లో కూర్చొని చాలాదూరం వున్న meeting place కు దూసుకొని వెళ్లాను. ఇంకొక సహొదరుడు యిక సందేశం ప్రారంభిస్తున్న సమయానికే నేనక్కడికి వెళ్లేసరికి నన్ను చూసి ఆయన తప్పుకున్నాడు. దాదాపు మళ్లీ ఒకటిన్నర గంట ప్రసంగించాన్నేను. ఆ రోజు అనేక అద్భుతాలు స్వస్థతలు జరిగాయ్. ఇతరుల కోసం నేను ప్రార్థిస్తుండగా దేవుడు నాకెప్పుడో స్వస్థతనిచ్చాడు.(యోబు42:10). హల్లెలూయా!

నాగాలాండ్‌రాష్ట్రంలో 17 కొండ జాతులున్నాయ్. మేఘాలయ రాష్ట్రంలో దాదాపు 'కాశీ' కొండజాతి ప్రజలే వున్నారు. ఆ జాతికి చెందిన వొక గ్రామస్థురాలొకామె వచ్చినన్ను వారి కొండజాతి తెగ నాయకుని దుస్తులు ధరించి తన కోసం ప్రార్థించాలని పట్టుబట్టింది. ఆ దుస్తులు వగైరా తానే తెచ్చింది. మా బృందం వారు నాకంటే ముందే కుదరదని తేల్చివేశారు. నాకు జాలి వేసింది. సర్లే నీకోరిక కూడా తీరుస్తానని ఆమె కోర్కె నెరవేర్చాను. ఆమె చాలా చాలా సంతోషించింది. నిజంగా నీవు మాలాంటి ఎన్నికలేని వారి కోర్కె మన్నించే గొప్ప హృదయం గల మారాజువని ప్రశంసలతో ముంచెత్తింది. నాలో నేనే నవ్వుకున్నాను.నాచర్య ఆమెకంత ఆనందాన్ని కలిగించినందుకు ఇతరులేమనుకున్నా కొన్నిసార్లు చిన్న చిన్న వాళ్ల చిన్ని చిన్ని కోర్కెలు తీర్చడానికే సమకట్టుంటాను నేను. ప్రతి కొండజాతికి చెందిన ప్రజల్లో అనేకులొచ్చి వారి సాంప్రదాయ దుస్తులను నాపై కప్పేవారు నన్నువారు అంగీకరించి చేర్చుకున్నందుకు గుర్తుగా.

**వమ్ముచేయబడిన ప్రవచనం**

100 సంవత్సరాల క్రితం షిల్లాంగ్‌లో తీవ్రమైన భూకంపం చెలరేగి దాదాపు 30 వేల మంది చనిపోయారట. అక్టోబర్ 26న అనుకుంటాను తిరిగీ అలాంటి భూకంపమే షిల్లాంగ్‌లో సంభవించి వేలాదిమంది చనిపోతారని వొక గ్రామంలోని ప్రెస్బిటేరియన్ చర్చికి చెందిన మహిళ గట్టిగా ప్రవచించడంతో అనేక మంది భయభీతులతో రాత్రంతా ప్రార్ధనలు, భజనలు చేయడం ప్రారంభించాడు. గ్రామాల్లోని కొందరైతే మరీ వణకిపోవడం ప్రారంభించారు. సభలకొచ్చిన అనేకులు నన్నుగట్టిగా ప్రార్ధించమని పదే పదే కోరడంతో నేను తెల్లవారుఝామునే లేచి (ప్రతిరోజు ఉదయం ఆత్మ తండ్రి తెల్లవారుఝామున 2 గంటలకు నిద్రలేపేవాడు. ఉదయం 7 గంటల వరకు దేవునిసన్నిధిలో గడిపి ఆయన యిచ్చిన సందేశమంతా తూఛా తప్పకుండా వ్రాసుకొని అదే భోదించేవాన్ని). ఆ విషయాన్ని గూర్చి నాకు స్పష్టంగా బయల్పరచమని ప్రభువునడిగాను తరువాత అదేరోజు సభలో అటువంటి భుకంపమేమి షిల్లాంగ్‌లో ఎవరో ప్రవచించిన రీతిగా జరగదని స్పష్టంగా ప్రవచించాను నేను చెప్పినరీతిగా ఆరోజు(26వ తేది) ఎటువంటి భూకంపము రాలేదు. ఈ ప్రవచనం అబద్ధ ప్రవచనం అని రుజువు అయింది. ఎందుకంటే ఆ రోజే ప్రయాణం పెట్టుకున్నాను నేను ప్రభువు క్షేమంగా మమ్మును నాగాలాండ్ తీసుకువెళ్లాడానికి అస్సాం రాష్ట్రంలోని గౌహతి నగరానికి తీసుకొనివచ్చారు. దాంతో ప్రజలకు నామీద గురి పెరిగింది.

పాస్టర్ మోక్షా మాట్లాడ్తూ 'శాంతవర్ధన్ గారు లోతైన బావివంటివారు. లోతైన ఆత్మీయ అనుభవాలు కలిగినవారు. అందులో నుండి చేదుకొనే కొద్దీ గొప్ప గొప్ప ఆత్మీయ సంగతులు మన ఆత్మలతృష్ట తీర్చడానికి నిరంతరాయంగా వూరుతూనే వుంటాయని ప్రకటించాడు'. దైవజనులకు దేవుడిచ్చిన వరాలను గూర్చి సంతోషించి దేవుని స్తుతించారు. దేవునికే మహిమ!

**గమనిక: వచ్చే మాసం నాగాలాండ్ సభల వివరాలు, ఫోటోలతో సహా చూడవచ్చును.**



**హైదరాబాద్, సికిందరాబాద్ జంటనగరాలకు శుభవార్త**

***శుభసందేశ అద్భుత మహాసభ***

2010 డిసెంబర్ 17వ తేది శుక్రవారం సాయంత్రం 5గం॥ల నుండి రాత్రి 7గం॥ల వరకు

**స్థలం**

యేసుక్రీస్తు ప్రార్ధనా మందిరం

బేగంపేట పోలీస్‌లైన్స్, పాటిగడ్డ కాలని, సికిందరాబాద్.

**క్రిస్మస్ సందేశం**

అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు

**బిషప్. డా. M.S. శాంతవర్ధన్‌గారు**

డా. జేకిగారిచే సంగీత విభావరి కూడా జరుగును. దైవజనులు రోగులకు, వివిధ అక్కరలలో వున్నవారికి వ్యక్తిగతంగా ప్రత్యేక ప్రార్ధనలు కూడా చేస్తారు. ఏభేదమును లేక ప్రజలందరికి ప్రేమపూర్వక ఆహ్వానం

**వివరాలకు**

Good News Messengers - 9848113886 , శ్రీమతి. జయప్రభ - 9966304261,8019834285

**అత్యవసర ప్రార్ధనల కొరకు మాకు ఫోన్ చేయండి**

**9848113886, 0863-2354536**

# బైబిల్ టీచర్
## అంశం: నూతనమైనవి



**బిషప్ డా॥ M.S.శాంతవర్ధన్**

1. మనప్రభువు మనంనమ్మితే మనజీవితాల్లో వొక నూతనక్రియను జరిపించడానికి సర్వదా సంసిద్ధుడుగా వుంటాడు (యెషయా43:19)

2. మన పాత, మోసకరమైన హృదయం (యిర్మియా17:9)ఎప్పుడూ దేవుని ఆజ్ఞలను ఉల్లంఘించాలనే చూస్తుంటుంది.అది చాలా కఠినమైన హృదయం. అయితే మనం మన జీవితాలను ప్రభుని కప్పగించుకుంటే ఆయన మన పాత హృదయం స్థానంలో దేవుని విధులను గైకొనే నూతనహృదయాన్ని మనకు దయచేసి తన ఆత్మద్వారా మనకు నూతనస్వభావాన్ని కలుగజేస్తాడు. రాతిగుండె స్థానంలో మాంసపుగుండెను దయచేస్తాడు(యెహెజ్కేలు36:26-27).

3. మనం ప్రభుని నమ్ముకుంటే ఆయన మన జీవితంలో సమస్తాన్ని నూతనపరుస్తాడు (ప్రకటన21:5) సర్వసృష్టిని సైతం వొక నాడు నూతనపరుస్తాడు.

4. ఎవడైనా సరే వాడు క్రీస్తు నందున్నట్లయితే వాడు నూతనసృష్టి(11కొరింధి5:17).

5.నూతన యెరూషలేము(ప్రకటన21:2) అను ఆ పరిశుద్ధపట్టణము తన భర్త కొరకు అలంకరింపబడిన పెండ్లి కుమార్తె వలె సిద్ధపడి పరలోక మందున్న దేవుని యొద్దనుండి దిగి వచ్చుట చూచితిని.

## హాస్యవల్లరి

ఒక క్లబ్బులో కొందరు గొప్ప ప్రముఖులు చేరి వొక రాత్రి అపురూపమైన వస్తువుల వేలం పాటలో పాల్గొంటున్నారట. అధ్యక్ష్యుల వారు తన ఎదురుగా వుంచబడిన బల్లపై వుంచబడిన చిన్న బంగారు కిరీటం వేలం వేయడానికి ముందు దాని ప్రాశస్త్యాన్ని గూర్చి వివరిస్తుండగా అఖస్మాత్తుగా ఆ గదిలో కరెంట్ పోయి చీకటి ఆవరించిందట. 5 నిమిషాల్లోనే కరెంట్ వచ్చిం తర్వాత చూస్తే బల్లపైని స్వర్ణ కిరీటం మాయమైందట.దాన్నెవరో తస్కరించారు.

అందరూ ప్రముఖులే కావడంతో ఎవరినీ తూలనాడడానికి ఇష్టపడని సభాధ్యక్షుడు బల్లపై వొక వెండిపళ్లెం వుంచి 'సభ్యులెవరో పొరపాటుగా బంగారు కిరీటాన్ని తీసి వుండవచ్చును. ఫర్వాలేదు. కొన్ని నిమిషాలు మేం కరెంట్ తీసేస్తాము, ఆ సమయంలో బంగారు కిరీటాన్ని తెచ్చి ఈ వెండి పళ్లెంలో పెట్టి వెళ్లిపోవచ్చునని చెప్పి కొన్ని నిమిషాలు లైట్లార్పి మళ్లీ వెలిగించి చూసేసరికి వెండిపళ్లెం కూడా మాయమయిందట.

ఎంతటి ప్రముఖులైనా మానవ స్వభావం ఎప్పుడూ సహజంగా మోసకరమైంది. యేసు ప్రభువు మాత్రమే మన బ్రతుకులను నిజంగా,పూర్తిగా మార్చగలిగిన దేవుడు.

**మీ ఇంటిల్లిపాదిని సంవత్సరమంతా ఉజ్జీవింపచేసే 'అద్భుతఘడియ' మాసపత్రికకు**

**నేడే సంవత్సరచందా రూ. 200/-లు క్రింది అడ్రసుకు పంపమనవి**

ఎడిటర్ **'అద్భుతఘడియ' మాసపత్రిక, C/o.** ఎల్షద్దాయ్‌చర్చి, కన్నావారితోట 4వ లైన్, గుంటూరు-522 004.